# అగ్రనేత

TELTEL/2015/66279

తెలుగు దిన పత్రిక

రంగారెడ్డి | సంపుటి: 09 సంచిక :221 | ఎడిటర్ : ఉప్పుగల్ల సంతోష్ కుమార్ | తేది: గురువారం 07-11-2024 | పేజీలు:4 వెల: 2.00


## ఆ వాహనాలు నడిపేవారికి ప్రత్యేక లైసెన్స్ అక్కర్లేదు

ఢిల్లీ: సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం కీలకతీర్పునిచ్చింది. ఎల్ఎంవి (లైట్ మోటార్ వెహికల్) డ్రైవింగ్ లైసెన్స్ తో 7500 కిలోల లోపు ట్రాన్స్పోర్ట్ వాహనాలు కూడా నడపొచ్చు అని తీర్పులో వెల్లడించింది. సీజేఐ డీవై చంద్రచూడ్ నేతృత్వంలోని జస్టిస్ హృషికేశ్ రాయ్, జస్టిస్ పీ ఎస్ నరసింహ, జస్టిస్ పంకజ్ మిథాల్, జస్టిస్ మనోజ్ మిశ్రాలతో కూడిన ధర్మాసనం ఈ మేరకు తీర్పును వెల్లడించాయి. 7500 కిలోల కంటే తక్కువ బరువు ఉన్న రవాణా వాహనాన్ని నడిపేందుకు ప్రత్యేక డ్రైవింగ్ లైసెన్స్ అక్కర్లేదని తీర్పునిచ్చింద్లైట్ మోటార్ వెహికల్ లైసెన్స్ ఉన్నవారు రవాణా వాహనం నడపడమే ప్రమాదాలకు ప్రధాన కారణమనే వాదనను సుప్రీం తోసిపుచ్చింది.ఇందుకు సంబంధించి ఎలాంటి స్పష్టమైన డేటా తమ వద్ద లేదని తెలిపింది. 7,500 కిలోలకు పైగా ఉన్న రవాణా వాహనాలను నడిపేందుకు ప్రత్యేక అనుమతి అవసరం లేదని అత్యున్నత ధర్మాసనం స్పష్టం చేసింది.ఈ మేరకు ల్ఎంవీ కేటగిరీలోని ట్రాన్స్పోర్టు వాహనాలను డ్రైవ్ చేసేవారికి ప్రత్యేకంగా ఎలాంటి లైసెన్సు అవసరం లేదు. 7,500 కేజీల లోపు బరువున్న వాహనాలను కూడా ఎల్ఎంవీ లైసెన్స్ ఉన్న డ్రైవర్లు నడపవచ్చు.

## సర్వేతో ఏ కార్డులూ పోవు..



రంగారెడ్డి,నవంబర్6: తెలంగాణ వ్యాప్తంగా సమగ్ర కుటుంబ సర్వే ప్రారంభమైంది. వివిధ జిల్లాల్లో మంత్రులు, ప్రజాప్రతినిధులు సర్వేను ప్రారంభించారు. ఇందులో భాగంగా ప్రభుత్వ సిబ్బంది ఇంటింటికీ వెళ్లి సామాజిక, ఆర్థిక వివరాలను సేకరిస్తున్నారు. రంగారెడ్డి జిల్లా శంకరపల్లిలో సమగ్ర కుటుంబ సర్వేను మంత్రి శ్రీధర్‌బాబు ప్రారంభించారు. విద్య, ఉపాధి, సామాజిక, రాజకీయ ఆర్థిక ప్రణాళికల కోసం సర్వే చేపట్టినట్లు తెలిపారు. రేషన్‌కార్డులు, ఆరోగ్య శ్రీ కార్డులు పోతాయని దుష్ప్రచారం చేస్తున్నారని అన్నారు. దీని వల్ల ఎలాంటి కార్డులు పోవని స్పష్టం చేశారు. ఇంటింటి సర్వేకు ప్రజలందరూ సహకరించాలని శ్రీధర్‌బాబు కోరారు. ప్రభుత్వం ఇంటింటి సర్వే పేరుతో మహత్తర కార్యక్రమం చేపట్టిందని మంత్రి తెలిపారు. ప్రజల సహకారం ఉంటే కార్యక్రమాలు విజయవంతమవుతాయని చెప్పారు. ప్రజలు స్వచ్ఛందంగా సమాచారం ఇచ్చి సహకరించాల్నారు. అందరి సలహాల మేరకు ప్రశ్నలు రూపొందించినట్లు పేర్కొన్నారు. ఇంటింటి సర్వేతో రాష్ట్రం రోల్‌మోడల్‌గా మారబోతుందని చెప్పారు. సర్వే సమయంలో ఎలాంటి పత్రాలు స్వీకరించరన్నారు.ఉన్న ఆస్తులెన్ని.. అప్పులెన్ని.. ఆదాయమెంత.. ఇంట్లో ఎంతమంది ఉంటారు.. ఎవరైనా విదేశాలకు, ఇతర రాష్ట్రాలకు వెళ్లారా.. ప్రజాప్రతినిధిగా ఎన్నికయ్యారా.. ఇలా మొత్తం 75 రకాల ప్రశ్నలతో వివరాలు సేకరిస్తున్నారు. సర్వేలో కుటుంబ యజమాని, సభ్యుల వివరాలను నమోదు చేయడంతో పాటు కుటుంబంలోని ప్రతిఒక్కరి ఫోన్ నంబరు, వారుచేసే వృత్తి, ఉద్యోగ వివరాలను తీసుకుంటున్నారు. కుటుంబంలో ఎవరైనా విదేశాలకు లేదా ఇతర రాష్ట్రాలకు వెళ్తే ఏ కారణంతో వెళ్లారనేది కూడా చెప్పాలి. ఉన్నత చదువు లేదా ఉద్యోగం, వ్యాపారం, పెళ్లి లేదా ఇతర అవసరాలకు వెళ్లారా.. అని కుటుంబ యజమానిని గణకులు అడుగుతున్నారు. విదేశాల్లో యూకే, అమెరికా, గల్ఫ్, ఆస్ట్రేలియా, కెనడాలతో పాటు ఐరోపా దేశాలకు వెళ్లినట్లు చెబితే ఒక్కో దేశానికి ఒక ప్రత్యేక కోడ్ నమోదు చేస్తున్నారు. మరే దేశానికి వెళ్లినా ఇతర దేశం అనే కోడ్ నమోదు చేస్తున్నారు. తెలంగాణ నుంచి ఎందరు వలస వెళ్లారు.. ఏ కారణంతో బయటకు వెళ్లారనే సమగ్ర సమాచారం సేకరించడానికి ఈ ప్రశ్నలు రూపొందించి నట్లు తెలుస్తోంది.

## 25 నుంచి పార్లమెంట్ శీతాకాల సమావేశాలు..

న్యూఢిల్లీ,పార్లమెంట్ శీతాకాల సమావేశాలు నవంబర్ 25 నుంచి ప్రారంభమై డిసెంబర్ 20 వరకు కొనసాగనున్నాయి. పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు మంగళవారం ఈ విషయాన్ని వెల్లడించారు.పార్లమెంటు ఉభయ సభలను (లోక్‌సభ, రాజ్యసభ) సమావేశపరచాలన్న ప్రభుత్వ ప్రతిపాదనకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదం తెలిపారని ఆయన చెప్పారు. రాజ్యాంగాన్ని ఆమోదించిన 75వ వార్షికోత్సవం సందర్భంగా రాజ్యాంగ భవనంలోని సెంట్రల్ హాల్‌లో ఈ కార్యక్రమాన్ని జరుపుకుంటామని రిజిజు ఒక పోస్ట్‌లో తెలిపారు.మహారాష్ట్ర, జార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వెలువడిన రెండు రోజుల తర్వాత ఈ సమావేశాలు జరగనున్నాయి. రానున్న శీతాకాల సమావేశాల్లో మోదీ ప్రభుత్వం వివాదాస్పదమైన వక్ఫ్ (సవరణ) బిల్లును ఉభయ సభల్లో ఆమోదించడంపై దృష్టి సారిస్తారని భావిస్తున్నారు. ఇది కాకుండా.. 'ఒక దేశం, ఒకే ఎన్నికలు' అనే బిల్లును ప్రవేశపెట్టవచ్చు. వక్ఫ్ సవరణ బిల్లు 2024పై జాయింట్ పార్లమెంటరీ కమిటీ వివిధ రాష్ట్రాల్లోని వివిధ వాటాదారులతో వారి సందేహాలను పరిష్కరించడానికి, వివాదాస్పద బిల్లుపై ఏకాభిప్రాయాన్ని రూపొందించడానికి క్రమం తప్పకుండా తన



సమావేశాలను నిర్వహిస్తోంది.అంతకుముందు, కేంద్ర హోంమంత్రి అమిత్ షా వక్ఫ్ (సవరణ) బిల్లు యొక్క ప్రాముఖ్యతను నొక్కిచెప్పారు. అలాగే శీతాకాల సమావేశాలలో దీనిని తీసుకువస్తామని చెప్పారు. హర్యానాలోని గురుగ్రామ్‌లో ఎన్నికల ర్యాలీని ఉద్దేశించి షా మాట్లాడుతూ.. వచ్చే పార్లమెంట్ సమావేశాల్లో వక్ఫ్ బోర్డు చట్టాన్ని పరిష్కరిస్తామని చెప్పారు.

## ప్రియాంకా గాంధీ ఓ శూర్పణఖ.. సుబ్రమణ్య స్వామి వివాదాస్పద పోస్ట్!



న్యూఢిల్లీ,వయనాడ్ ఉప ఎన్నికల్లో ప్రియాంక పోటీ చేయడంపై బీజేపీ పార్టీ సీనియర్ నేత సుబ్రహ్మణ్యస్వామి సంచలన వ్యాఖ్యలు చేశారు. రాహుల్ గాంధీ, ప్రియాంకలను రాక్షసులతో పోలుస్తూ ట్వీట్ చేశారు. ఓడిపోవడానికే ప్రియాంకను అక్కడ దింపుతున్నారని అర్థం వచ్చేలా రాశారు. బీజేపీ సీనియర్ నేత సుబ్రహ్మణ్యస్వామి...ఎప్పుడూ కాంట్రవర్సీగా ఏదో ఒకటి మాట్లాడుతుంటారు. వివాదాలకు కేరాఫ్ అడ్రస్ ఈయన. తాజాగా కాంగ్రెస్ మీద సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈసారి ఏకంగా రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలను రాక్షసులు చేసి పడేశారు. ప్రస్తుతం వయనాడ్ ఉప ఎన్నికల్లో ప్రియాంక గాంధీ పోటీ చేస్తున్నారు. నాలుగు నెలల క్రితం జరిగిన సాధారణ ఎన్నికల్లో రాహుల్ వయనాడ్, రాయబరేలీ రెండింటి నుంచీ పోటీ చేశారు. రెండు చోట్లా గెలిచారు కూడా. అయితే ఆయన తరువాత ఇందులో ఒక స్థానాన్ని వదులుకోవలసి వచ్చింది. అప్పుడు రాబరేలీని ఎచుకుని, వయనాడ్‌ను వదిలేసారు. ఈ నేపథ్యంలో వయనాడ్‌లో ఉప ఎన్నిక నిర్వహిస్తున్నారు. ఈ సారి బరిలోకి కాంగ్రెస్ ప్రియాంకాగాంధీని దింపింది. ఈమె ప్రత్యక్ష్యంగా ఎన్నికల బరిలోకి దగడం ఇదే మొదటిసారి. ఇప్పుడు ఈ విషయం మీదనే సుబ్రహ్మణ్యస్వా ట్వీట్ చేశారు. రాముడిని ఓడించడానికి రావణుడు శూర్పణఖను వాడుకున్నాడు. కంసుడి కోసం కృష్ణుడు పూతనను..ప్రహ్లాదుడి కోసం హిరణ్యకశిపుడు హోలికను వాడుకున్నట్టు ఇప్పుడు రాహుల్ గాంధీ వాయనాడ్ ఎన్నికల్లో తన చెల్లెలు ప్రియాంకా గాంధీని వాడుకుంటున్నారంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు బీజేపీ సీనియర్ నేత. దీని దవారా పరోక్షంగా ఆయన బీజేపీనే గెలుస్తుందని చెప్పనట్టు అయింది. బీజేపీని ఓడించలేరు సరికదా...తమను తావే నాశన చేసుకుంటున్నారు అని అర్థం వచ్చేలా ట్వీట్ చేశారు సుబ్రహ్మణ్యస్వామి. మూడు రోజుల క్రితం చేసిన ఈ ట్వీట ఇప్పుడు వైరల్ గా మారింది.

## అదే ఈస్టిండియా కంపెనీకి కాంట్రాక్టులు ఎందుకిచ్చావ్..

హైదరాబాద్, సాగు నీటి రంగంలో కేసీఆర్ ఎంతో గొప్పగా పనిచేశారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. దేశంలో ఎవరూ చేయని విధంగా కాళేశ్వరం కట్టారని అన్నారు. వాయు వేగంతో తెలంగాణలో సాగునీళ్ల ప్రాజెక్టులు కేసీఆర్ నిర్మించారని పేర్కొన్నారు. కానీ అప్పట్లో మేఘా ఇంజనీరింగ్ సంస్థను ఈస్ట్ ఇండియా కంపెనీ అని ప్రతిపక్షంలో ఉన్నప్పుడు రేవంత్ రెడ్డి మాట్లాడారని గుర్తుచేశారు. ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కూడా కమీషన్ల కోసమే అంటూ రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ గురించి మాట్లాడారని అన్నారు. కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి కూడా మేఘా కృష్ణారెడ్డిని పొలిటికల్ మాఫియా అంటూ కామెంట్ చేశారు. ఏ కంపెనీని ఆంధ్రా కంపెనీ అన్నారో.. ఏ కంపెనీని ఈస్ట్ ఇండియా అన్నారో, ఏ కంపెనీ అరాచక కంపెనీ అన్నారో ఆ కంపెనీపై ఎందుకు చర్యలు తీసుకోవట్లేదని ప్రశ్నించారు.హైదరాబాద్‌కు నీళ్లు తీసుకురావటానికి సుంకిశాల ప్రాజెక్ట్ చేపట్టామని కేటీఆర్ తెలిపారు. కానీ ఈ ప్రభుత్వం, మున్సిపల్ మంత్రి కూడా అయిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ ప్రాజెక్ట్ ను పట్టించుకోవడం లేదని అన్నారు. సుంకిశాలలో మేఘా కంపెనీ క్రిమినల్ నెగ్లిజన్స్ కారణంగా రిటైనింగ్ వాల్ కూలిపోయిందని తెలిపారు. ఈ క్రమంలో అసలు బయటకు తెలియకుండా ముఖ్యమంత్రి సహా ప్రభుత్వం దాచి పెట్టిందని. ఎందుకు దాచి పెట్టారో చెప్పాలంటూ గతంలోనే డిమాండ్ చేశానని అన్నారు. ప్రమాదంపై జ్యుడీషియల్ ఎంక్వయిరీ కోరాను, కంపెనీని బ్లాక్ చేయాలని అడిగానని అన్నారు. మేడిగడ్డ ఘటనతో కాళేశ్వరంలో లక్ష కోట్లు నీళ్లలో పోశరంటూ ప్రచారం చేసిన ఈ కాంగ్రెస్ వాళ్లు ఈ ప్రమాదాన్ని మాత్రం దాచి పెట్టారని అన్నారు. మొత్తం సంఘటనల్లో నలుగురు అధికారులను సస్పెండ్ చేసి చేతులు దులుపుకున్నారని.. అంతేకానీ కంపెనీని బ్లాక్ చేయలేదని చెప్పారు. కాంగ్రెస్ నేత వివేక్ వెలుగు పేపర్ లోనే మేఘా సంస్థను బ్లాక్ లిస్ట్ లో పెట్టాలని కమిటీ రిపోర్ట్ ఇచ్చినప్పటికీ చర్యలు లేవని రాశారని గుర్తుచేశారు. నేటికి చర్యలు ఎందుకు తీసుకోవటం లేదంటూ.. సుంకిశాల అయోమయమంటూ కాంగ్రెస్ నేత పత్రికలోనే వార్త వచ్చిందని చెప్పారు.ఏ కంపెనీని ఈస్ట్ ఇండియా కంపెనీ అని ముఖ్యమంత్రి



అన్నారో అదే కంపెనీ పై ఎందుకు చర్యలు తీసుకోలేదని కేటీఆర్ ప్రశ్నించారు. మీరు వేసిన విచారణ కమిటీ మేఘా కంపెనీ లిస్ట్‌లో పెట్టాలని రిపోర్ట్ ఇచ్చింటదని అన్నారు. కానీ, దొంగలు కలసి ఊళ్లు పంచుకున్నట్లు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, మేఘా సంస్థకు రాష్ట్రంలోని ప్రాజెక్ట్‌లను దొంగతనంగా ప్రదర్శించారు. కొడంగల్ లిఫ్ట్ ఇరిగేషన్ కోసం రూ. 4350 కోట్ల టెండర్‌ను మేఘా సంస్థకు అప్పగించాలని.. బ్లాక్ లిస్ట్‌లో పెట్టాలని చెప్పిన సంస్థకు ఎందుకు కాంట్రాక్ట్ కట్టబెట్టాలని ప్రశ్నించారు. సుంకిశాల ప్రాజెక్ట్ విషయంలో మేఘా సంస్థ పై చర్యలు తీసుకుని కాంట్రాక్ట్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కొడంగల్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ కూడా పెద్ద కుంభకోణమే అని. దానిని కూడా రద్దు చేయాలి.ఎల్ అండ్ టీ, ఎన్సీసీ ని కాదంటూ టెక్నికల్ బిడ్ లో క్వాలిఫై చేసినట్లు కేటీఆర్ అన్నారు. కేవలం మేఘా, పొంగులేటి కి చెందిన రాఘవ సంస్థకు మొత్తం పనులు రెండు కేకుల మాదిరిగా ముక్కలు ఇచ్చారని అన్నారు. మేఘా సంస్థతో కుమ్మక్కై డబ్బులు దండుకునే కుట్ర ఉన్నట్లు. కొడంగల్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ రూ. 4350 కోట్లలో నీ వాటా ఎంత? ఢిల్లీ వాటా ఎంత? అని ప్రశ్నించారు. మొన్న స్కిల్ యూనివర్సిటీ కోసం రూ. 200 కోట్ల విరాళాన్ని ప్రాజెక్ట్ లు కట్టబెట్టినందుకే ఇచ్చారా? అని నిలదీశారు.

## రాష్ట్రంలో ఒంటిపూట బడులు...

హైదరాబాద్,తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నేటి నుంచి ప్రభుత్వ ప్రైమరీ పాఠశాలలు ఒంటిపూట మాత్రమే ఉంటాయి. వేసవి కాలంలో కదా ఒంటిపూట బడులు ఇప్పుడు ఏంటి అనుకుంటున్నారా. అవును నిజమే కానీ ప్రైమరీ పాఠశాలలకు మాత్రమే. ఎందుకంటే రాష్ట్రవ్యాప్తంగా బుధవారం నుంచి చేపట్టనున్న కులగణనకు ఉపాధ్యాయులను వినియోగించుకోవాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు మత్రమే ప్రాథమిక పాఠశాలలు నిర్వహించాలని విద్యాశాఖ నిర్ణయించింది. ఈ మేరకు ఇప్పటికే ఉత్తర్వులు కూడా జారీ చేసి ంది.కులగణనకు మొత్తం పాఠశాల విద్యాశాఖ నుంచి 50వల మంది వరకు సిబ్బందిని వినియోగించుకుంటారు.ఇందులో 36వేల 559 మంది ఎస్జీటీ ఉపాధ్యాయులు,3,414 మంది ప్రైమరీ పాఠశాలల ప్రిన్సిపాల్లు, 6,256 మంది ఎంఆర్ సీలు,2,000వేల మంది ప్రభుత్వ మినిస్టీరల్ స్టాఫ్ సహా పలు విభాగాలకు చెందినవారు కూడా ఉన్నారు. అయితే ఉపాధ్యాయుల కొరత ఉన్న ఉన్నత పాఠశాలల విద్యార్థులకు బోధన పరంగా ఇబ్బందులు ఉండకూడదన్న ఉద్దేశ్యంతో ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లో పనిచేస్తున్న ఎస్జీటీలకు కులగణన నుంచి మినహాయింపు ఉంది. సర్వే పూర్తి అయ్యేంత



వరకు ఇది అమల్లోనే ఉంటుందని ఇప్పటికే ప్రభుత్వం తెలిపింది. సర్వేలో పాల్గొనున్న ఉపాధ్యాయులకు ప్లానింగ్ డిపార్ట్ మెంట్ వేతనాలు చెల్లిస్తుందని తెలిపింది. కాగా కులగణన సర్వేను ఈనెల 30వ తేదీ నాటికి పూర్తి చేయాలని ప్రభుత్వం అధికారులకు ఆదేశాలు సైతం జారీ చేసింది. అయితే విద్యార్థులకు ఒంటిపూట బడి ఉన్నా..మధ్యాహ్న భోజనం మాత్రం షెడ్యూల్ ప్రకారం అందించాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది.

## అమెరికాలో ట్రంప్ 2.0.. అధ్యక్ష ఎన్నికల్లో జయభేరి




వాషింగ్టన్:అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి, మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విజయం లాంఛనమే. బుధవారం వెలువడుతున్న ఫలితాల్లో ప్రస్తుతం ఆయన 267 ఎలక్టోరల్ ఓట్లతో మ్యాజిక్ ఫిగర్ (270)కు మరింత చేరువయ్యారు. మరో మూడు ఎలక్టోరల్ ఓట్లు సాధిస్తే చాలు. ఇంకా ఐదు రాష్ట్రాల్లో ట్రంప్ ఆధిక్యంలో కొనసాగుతున్నారు. ఆయనకు మరో 44 ఎలక్టోరల్ ఓట్లు దక్కే అవకాశం ఉంది. అధికారం చేజిక్కించుకోవడానికి కీలకమైన స్వింగ్ రాష్ట్రాల్లోని జార్జియా, నార్త్ కరోలినా, పెన్సిల్వేనియా రాష్ట్రాలను సొంతం చేసుకున్నారు. దీంతో పాటు మరో నాలుగు స్వింగ్ స్టేట్స్‌లో ఆధిక్యంలో కొనసాగుతున్నారు. ఇప్పటివరకు వెలువడిన ఫలితాల ప్రకారం..ట్రంప్ 267 ఎలక్టోరల్ ఓట్లతో ఆధిక్యంలో కొనసాగుతున్నారు. ప్రస్తుతం ఆయన జార్జియా, పెన్సిల్వేనియా, నార్త్ కరోలినా, కాన్సస్, అయోవా,మోంటానా, యుటా, నార్త్ డకోటా, వయోమింగ్, సౌత్ డకోటా, నెబ్రాస్కా, ఓక్లహోమా, టెక్సాస్, ఆర్కాన్సాస్,లూసియానా,ఇండియానా,కెంటకీ,టెన్నెసీ,మిస్సోరి, మిసిసిపి, ఒహాయో, వెస్ట్ వర్జీనియా,అలబామా,సౌత్ కరోలినా, ఫ్లోరిడా, ఐడహో రాష్ట్రాలను సొంతం చేసుకున్నారు.మరో మూడు ఎలక్టోరల్ ఓట్లు సాధిస్తే అధ్యక్షుడిగా ట్రంప్ విజయం ఖరారైనట్లే..! అత్యంత కీలకమైన స్వింగ్ రాష్ట్రాల్లో జార్జియా, నార్త్ కరోలినా, పెన్సిల్వేనియా రిపబ్లికన్ల వశమయ్యాయి. నెవడా, మిషిగన్, ఆరిజోనా, విస్కాన్సిన్‌లోనూ ట్రంప్ ముందంజలో దూసుకెళున్నారు.ఇక, అమెరికా ఎన్నికల ఫలితాల్లో డెమోక్రటిక్ పార్టీ అభ్యర్థి కమలా హారిస్ 224 ఎలక్టోరల్ సీట్లను కైవసం చేసుకున్నారు.కాలిఫోర్నియా, ఓరెగన్, వాషింగ్టన్, న్యూమెక్సికో,వర్జీనియా, ఇల్లినోయీ,న్యూజెర్సీ,మేరీల్యాండ్, వెర్మాం ట్,న్యూయార్క్,కనెక్టికట్,డెలవేర్,మసాచుసెట్స్,రోడ్ ఐల్యాండ్, కొలరా డో, హవాయి, న్యూహ్యాంప్‌షైర్,మిన్నెసోటా, డిస్ట్రిక్ట్ ఆఫ్ కొలంబియాను సొంతం చేసుకున్నారు.

### అమెరికా ఇలాంటి విజయం ఎన్నడూ చూడలేదు: డొనాల్డ్ ట్రంప్

అమెరికా ఇలాంటి విజయం ఎన్నడూ చూడలేదని రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్ అన్నారు. ఈ రాజకీయ మార్పు మన దేశాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు దోహదం చేస్తుందని అన్నారు. అమెరికన్లకు సువర్ణ యుగం రాబోతుందని, ఈ ఎన్నికల యుద్ధంలో రిపబ్లికన్లు పోరాడారని వ్యాఖ్యానించారు. తన మద్దతుదారులు చప్పట్లతో అభినందనలు తెలుపుతుండగా సతీమణి మెలానియా చిన్న కుమారుడు బారన్‌తో కలిసి ట్రంప్ వేదిక పైకి వచ్చారు. అనంతరం ఆయన ప్రసంగించారు. "ఈ ఎన్నికల్లో రిపబ్లికన్లు నిర్వహించిన ప్రచారం అతిపెద్ద రాజకీయ ఉద్యమం. అమెరికా గతంలో ఎన్నడూ చూడని విజయాన్ని మనం దక్కించుకున్నాం. ఈసందర్భంగా దేశ ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ఇకపై ప్రతిక్షణం మీ కోసం, మీ కుటుంబం కోసం పోరాటం చేస్తాను. మనల్ని విమర్శించేవారిని వారి విమర్శలు తప్పని నిరూపించారు. ఎవరూ సాధ్యం కాదనుకున్న అడ్డంకులను అధిగమించాం. ఈ విజయానికి తోడ్పాటు అందించి, కష్టపడి పనిచేసిన వారికి తగిన ప్రతిఫలం ఉంటుంది. యుద్ధాలను ఆపి, అమెరికాను గ్రేటెస్ట్‌గా మార్చడానికి కావాల్సిన అన్ని ప్రయత్నాలు చేస్తాను.

## విబేధాలు వస్తే తల్లికి కొడుకు కాకుండా పోతాడా..



హైదరాబాద్,వైఎస్ జగన్, షర్మిల మధ్య ఆస్తి తగాదాలు ఏపీలో సంచలనం సృష్టిస్తున్నాయి. ఇదే అదునుగా జగన్ పై టీడీపీ రకరకాల వదంతులను ప్రచారం చేస్తుంది. సొంత తల్లినే చంపేందుకు జగన్ చూశారని కూడా ఆరోపించింది. దాన్ని బహిరంగ లేఖ ద్వారా వైఎస్ విజయమ్మ ఖండించింది. అయినప్పటికీ అది ఫేక్ లెటర్ అంటూ జగన్‌పై టీడీపీ వ్యక్తిత్వ హననానికి కారణమైంది. ఈ నేపథ్యంలో వైఎస్ విజయమ్మ డైరెక్ట్‌గా స్పందించారు. తన కుమారుడు, వైఎస్ జగన్‌ను సమర్థిస్తూ ఈసారి ఏకంగా వీడియో రిలీజ్ చేశారు.ఏపీలో వ్యక్తిగత విమర్శల నుంచి కుటుంబ రాజకీయాలు బయటపెట్టి వారి వ్యక్తిగత హననం చేసే వరకు వైఎస్ విజయమ్మ ఆగ్రహం వ్యక్తం చేశారు. వైఎస్ జగన్, షర్మిల మధ్య ఉన్న ఆస్తి విభేదాలను అడ్డుపెట్టుకుని కొందరు తమ క్యారెక్టర్‌ను దిగజార్చాలని చూస్తున్నారు. ఎవరి కుటుంబంలోనైనా భిన్నాభిప్రాయాలు సహజమేనని అన్నారు. కానీ వాటిని అడ్డుపెట్టుకుని ఇలాంటి దుష్ప్రచారం చేయడం బాధ కలిగిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. రాజకీయ లబ్ధి కోసం తమను అడ్డుపెట్టుకుని ఇంత నీచానికి దిగజారుతారా అని ఉంది.ఏదైనా విబేధాలు వస్తే తల్లికి కొడుకు కాకుండా పోతాడా? అన్నకు చెల్లి కాకుండా పోతుందా అని వైఎస్ విజయమ్మ ప్రశ్నించారు. ఎప్పుడో జరిగిన కారు ప్రమాదాన్ని కూడా రాజకీయ లబ్ధి కోసం వాడుకోవడం సరికాదని హితవు పలికారు. రాజకీయాల్లో ఇంతటి దిగజారుడుతనాన్ని చూస్తుంటే అసహ్యం వేస్తుందని అన్నారు. ఇకపై తమ పరువుకు సంబంధించిన విషయాలపై తప్పుడు ప్రచారం చేస్తే పరువు నష్టం దావా వేస్తామని హెచ్చరించారు. రాజకీయంగా పోరాడాలంటే జగన్‌తో డైరెక్ట్‌గా పోరాడాలని అన్నారు.

## సంపాదకీయం

గురువారం 07-11-2024

# ఆర్థిక సిద్ధాంతాల మాయాజాలం

ఇప్పుడు "ప్రధాన స్రవంతి ఆర్థిక శాస్త్రం"గా పిలవబడేదంతా సత్యాన్ని వెలికి తీసే లక్ష్యంతో కాకుండా దానిని మసిపూసి మారేడుకాయ చేసే లక్ష్యంతో నడుస్తోంది. ఆర్థిక శాస్త్రానికి ఉన్న ఈ సైద్ధాంతిక స్వభావాన్ని కార్ల్‌మార్క్స్ లోతుగా గ్రహించాడు గనకనే 'సాంప్రదాయ ఆర్థిక శాస్త్రం', 'అసభ్యకర ఆర్థిక శాస్త్రం' (వల్గర్ ఎకనామిక్స్) అని రెండు రకాలుగా ఆర్థిక శాస్త్రాన్ని వేరుచేసి చూడాలని చెప్పాడు. ఈ రెండో రకపు అర్థశాస్త్రం ఉత్పత్తి ప్రక్రియను పట్టించుకోదు. మారకం మీద మాత్రమే తన దృష్టినంతటినీ పెడుతుంది. ఆ మారకం జరిగే మార్కెట్ లో పాల్గొనే ప్రతీ వ్యక్తీ ఒకేస్థాయిలో ఉంటాడు కనుక ఉత్పత్తి రంగంలో జరిగే దోపిడీ సంగతి పూర్తిగా మరుగున పడిపోతుంది.పెట్టుబడిదారీ విధానంలో అదనపు విలువ ఎలా వస్తుంది అన్న అంశం మీద మార్క్స్ ప్రధానంగా తన దృష్టినంతా సారించాడు. కనుక ఆ కోణం నుంచే ఆర్థికశాస్త్రం సైద్ధాంతిక స్వభావాన్ని ఆయన చర్చించాడు. ఐతే, మొత్తం వ్యవస్థను పరిశీలించే విషయంలో 'ప్రధాన స్రవంతి ఆర్థికశాస్త్రం' సామ్రాజ్య వాదం అనేది ఒకటుందని గుర్తించదు. సామ్రాజ్యవాదాన్ని పట్టించుకోకపోవడం కాదు. అసలు సామ్రాజ్యవాదం అనేది ఉనికిలో ఉన్న వాస్తవాన్ని అది నిరాకరిస్తుంది.ఇలా అంటున్నానంటే, ప్రస్తుతం ఆర్థిక శాస్త్ర రంగంలో ఉన్న పండితులందరిలోనూ నిజాయితీ లోపించిందని భావించకూడదు. వారి సిద్ధాంతం సంచరించే పరిధిని దాటడం వారికి సాధ్యం కావడం లేదు. అంతే. బోధనా రంగాన్ని వృత్తిగా ఎంచుకున్నవారు తమ వృత్తిలో పై స్థానాలకు ఎదగాలంటే, వారి పరిశోధనలు ప్రచురించ బడాలంటే, వారికి అవార్డులు, పదవులు రావాలంటే వారు 'ప్రధాన స్రవంతి ఆర్థికశాస్త్రం' పరిధిని అతిక్రమించకుండా దానికి లోబడే వ్యవహరించాల్సి వుంటుంది. ఆ పరిధిని గనుక అతిక్రమించి 'సామ్రాజ్యవాదం' వంటి అంశాలను చర్చించడానికి పూనుకుంటే అందుకు వారు భారీ మూల్యాన్ని చెల్లించాల్సి వస్తుంది. అందుచేత చాలామంది ఆర్థిక శాస్త్ర పండితులు ఆ పరిధులకు లోబడే నడుచుకోడానికి నిర్ణయించుకుంటారు. ఆ 'ప్రధాన స్రవంతి ఆర్థిక శాస్త్రం' అనేదానిలోనే సామ్రాజ్యవాదం అన్న విషయం కనిపించదు కనుక వారు దాని ఊసు ఎత్తరు. అంతే తప్ప వారంతా నిజాయితీ లేని పండితులు అని, కావాలనే వారంతా అలా వ్యవహరిస్తున్నారని మనం అనుకోవద్దు.ఒకటి, రెండు ఉదాహరణలతో ఈ విషయాన్ని బాగా గ్రహించవచ్చు. మొదటిది ఆర్థికవృద్ధికి సంబంధించిన సిద్ధాంతం. 'ప్రధాన స్రవంతి ఆర్థిక శాస్త్రం' పెట్టుబడిదారీ సమాజంలో శ్రామికజనం వృద్ధి చెందే రేటుతో ఆ సమాజపు ఆర్థికవృద్ధిని ముడిపెట్టి చూస్తుంది. అంటే ఆ సమాజంలో జనాభా సహజంగా పెరిగే రేటుతో అది ముడిపడి వుంటుందని భావిస్తుంది.ఈ దృక్పథంలో ఉన్న లోపం ఏమంటే అది సమాజం మొత్తంగా ఉన్న డిమాండ్ తాలూకు పాత్రను అది గుర్తించదు. ఆ దృక్పథం 'సే' సూత్రాన్ని విశ్వసిస్తుంది. సమాజంలో ఎంత ఉత్పత్తి అవుతుందో అదంతా చెల్లుబాటు అయిపోతుంది అని 'సే' సూత్రం అంటుంది. ఎక్కడైనా సూక్ష్మ స్థాయిలోనో, తాత్కాలికంగానో డిమాండ్ కొరత రావచ్చునేమో తప్ప మొత్తం మీద మార్కెట్‌లో ఎంత ఉత్పత్తి వస్తుందో అంత మేరకు సరిపడా డిమాండ్ ఉంటుందని ఆ సూత్రం చెప్తుంది. కాని ఇది చారిత్రికంగా చూసినప్పుడు వాస్తవం కాదు.అమెరికా, కెనడా వంటి 'కొత్త ప్రపంచపు' దేశాలలో పెట్టుబడిదారీ విధానం నడవడానికి కావలసిన శ్రామిక జనాన్ని అందించడం కోసం 19 వ శతాబ్దం వరకూ (1900 వరకూ) దాదాపు రెండు కోట్లమంది ప్రజలను ఆఫ్రికా నుండి బానిసలుగా పట్టి తెచ్చి నియోగించారు. వారిచేత గనుల్లో, తోటల్లో పని చేయించారు. అదే విధంగా భారతదేశం నుండి, చైనా నుండి దాదాపు 5 కోట్ల మంది శ్రామికులను ముందస్తు ఒప్పందాలు కుదుర్చుకుని ఆ కొత్త ప్రపంచానికి తరలించారు. ఇది దాదాపు మొదటి ప్రపంచ యుద్ధం దాకా కొనసాగింది (అంతకు ముందే యూరప్ నుంచి దాదాపు 5 కోట్ల మంది ప్రజానీకం ఇష్టపూర్వకంగానే కొత్త ప్రపంచానికి వలసలు వచ్చారు. ఆ కొత్త ప్రపంచంలో అంతవరకూ జీవిస్తున్న స్థానికులను వారి ఆవాసాల నుండి తరిమివేసి ఆ భూములను ఆక్రమించుకున్నారు).పెట్టుబడిదారీ విధానం విస్తరణ క్రమంలో ఇంత భారీ స్థాయిలో జనాభా ఒక దగ్గరి నుండి మరొక చోటికి తరలించబడడం అనేది 'ప్రధాన స్రవంతి ఆర్థిక సిద్ధాంతం' చెప్పే వృద్ధి సిద్ధాంతానికి పూర్తిగా భిన్నంగా జరిగింది. జనాభా సహజ వృద్ధి మీద ఆధారపడి ఆర్థిక వృద్ధి జరుగుతుందనే ఆ సిద్ధాంతం ఇక్కడ వర్తించలేదు. ఐనప్పటికీ, వాళ్ళు ఇప్పటికీ అదే వృద్ధి సిద్ధాంతాన్ని ప్రవచిస్తున్నారు.ఒకవేళ 'సామ్రాజ్యవాదం' అనేది లేకపోయినట్టైతే ఈ వృద్ధి సిద్ధాంతం చెల్లుతుంది కదా అనే వాదన చేసినవాళ్ళూ ఉన్నారు. ఆస్ట్రియాకు చెందిన ఆట్టో బేయర్ అనే మార్క్సిస్టు ఈ విధమైన వాదనలనే చేశాడు. కాని పెట్టుబడిదారీ విధానం తన అవసరాల కోసం సాగించిన భారీ స్థాయి జనాభా తరలింపులను అతను గుర్తించనేలేదు."21వ శతాబ్దంలో పెట్టుబడి" అనే గ్రంథాన్ని 2013లో రచించిన థామస్ పికెటీ సైతం చారిత్రకంగా ఖండాంతరాలను దాటి జరిగిన శ్రామిక జనుల నిర్బంధ తరలింపును తన సిద్ధాంతంలో పరిగణనలోకి తీసుకోలేదు.ఇక రెండో ఉదాహరణ స్వేచ్ఛా వాణిజ్యానికి సంబంధించిన సిద్ధాంతం. స్వేచ్ఛా వాణిజ్యం ద్వారా ప్రతీ దేశమూ ప్రయోజనం పొందుతుంది అని ఈ సిద్ధాంతం చెప్తుంది. ప్రతీ దేశంలోనూ ఉత్పత్తి విధానంలో ఉండే అన్ని అంశాలూ ( పరిశ్రమలు పూర్తి కెపాసిటీ మేరకు నడవడం, ముడిసరుకులు పూర్తి స్థాయిలో సరఫరా కావడం, కార్మికులు పూర్తి స్థాయిలో పనుల్లో నియోగించబడడం వగైరా) పూర్తి వినియోగంలో ఉంటాయన్నది ఈ సిద్ధాంతానికి ప్రాతిపదిక. స్వేచ్ఛా వాణిజ్యానికి అనుమతినిచ్చిన తర్వాత కూడా ఉత్పత్తి విధానంలోని అన్ని అంశాలూ పూర్తి స్థాయిలో వినియోగించబడుతూనే వుంటాయని, ఐతే, ఏ దేశం ఏ యే ఉత్పత్తులు చేస్తుందనేది మాత్రం మారుతుందని ఈ సిద్ధాంతం భావిస్తుంది. ప్రతీ దేశమూ తన వనరులను వినియోగించుకుంటూ మొత్తం ప్రపంచ మార్కెట్‌కు తగినట్టు పూర్తి స్థాయిలో ఉత్పత్తిని చేపడుతుందని, వివిధ దేశాల మధ్య పరస్పర సహకారం ఏర్పడుతుందని, దాని వలన అన్ని దేశాలూ వృద్ధి చెందుతాయని ఈ సిద్ధాంతం భావిస్తుంది. పరస్పర పోటీలో నిలదొక్కుకోగలిగినవారే మిగులుతారనే పోటీ సిద్ధాంతాన్ని అది తిరస్కరిస్తుంది.ఐతే ఇలా అన్ని దేశాలూ పూర్తి స్థాయిలో ఉత్పత్తిని చేపట్టగలగాలంటే ఆ ఉత్పత్తిని అంతటినీ పూర్తిగా వినియోగించగలిగే డిమాండ్ ఉండి వుండాలి. కాని ప్రపంచం మొత్తం మీద ఎంత డిమాండ్ ఉంటుందో అంతమేరకే ఉత్పత్తిని చేపట్టడం జరుగుతుంది కాని అందుకు భిన్నంగా కాదు. ఉన్న డిమాండ్‌కు మించి ఉత్పత్తి చేస్తే ఆ సరుకులు చెల్లుబాటు కాకుండా మిగిలిపోతాయి. అందుచేత ఒకానొక దేశంలో గనుక ఉత్పత్తి పెరిగితే, అది మరొక దేశంలో ఉత్పత్తి తగ్గిపోడానికి దారితీస్తుంది. అంటే స్వేచ్ఛా వాణిజ్యం ఫలితంగా అన్ని దేశాలూ వృద్ధి చెందుతాయనే వాదన చెల్లదు. కొన్ని దేశాలు బాగుపడడానికి మరికొన్ని దేశాల పరిస్థితులు దెబ్బ తినవలసిన పరిస్థితులను స్వేచ్ఛా వాణిజ్యం కల్పిస్తుంది. అందుకే వివిధ దేశాల నడుమ మార్కెట్ల మీద పట్టు కోసం పోరాటం జరుగుతూ వుంటుంది.

# కుదిపేస్తున్న ధరల దాడి..ద్రవ్యోల్బణం!




న్యూఢిల్లీ,దేశంలో ద్రవ్యోల్బణ పరిస్థితులను నివారించడంలో పటిష్టమైన చర్యలు తీసుకోవడం లేదు. రూపాయి మారకం విలువ నానాటికి దిగజారుతోంది. డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకం 84 రూపాయలు దాటింది.ధరలు స్వారీ చేస్తున్నాయి. ప్రధానంగా బియ్యం,ఉప్పు,పప్పుల ధరలు విపరీతంగా పెరుగుతున్నా అజమాయిషీ చేయడంలేదు. ధరలను కంట్రోల్ చేయడం తమ పని కాదన్న రీతిలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉన్నాయి. ధరలను అదుపు చేసే యంత్రాంగం లేకుండా పోయింది. పాలకులకు ఇది పని కాదన్నట్లుగా వ్యవహరిస్తున్నారు. మరీ ముఖ్యంగా మోడీ పాలనలో గత పదేళ్లుగా అన్నిరకాల వస్తువుల ధరలు, మందుల ధరలు దాడి చేస్తున్నా పట్టించుకోవడం లేదు. జిఎస్టీ గురించి సమీక్షించకుండా నిరంకుశం గా వ్యవహరిస్తున్నారు. దీనికితోడు నిత్యావసర ధరలతో పాటు, నిత్యం వాడే మందుల ధరలు కూడా ఇబ్బడి ముబ్బడిగా పెరిగాయి. ఇవన్నీ వాటంతట అవే పెరుగుతున్నాయని అనుకోవడానికి లేదు. అయినా నియంత్రించే వ్యవస్థ లేకుండా పోయింది. వ్యాపారులపై అజమాయిషీ లేకపోవడంతో ధరలతో దాడి చేస్తున్నారు. పేదవాడు మరింత పేద వాడుగా, ధనవంతులు మరింత ధనవంతులుగా మారుతున్నారు. పేదరిక నిర్మూలన గురించి మాట్లాడుతున్న మోడీ సర్కార్ ఈ పరిస్థితులను సమీక్షించడం లేదు. ఎక్కడ పేదరికం పోయిందో చెప్పడం లేదు. పేదరికం పోతే పేదలకు ఉచిత బియ్యం పంపిణీ ఎందుకు చేస్తున్నారో చెప్పడం లేదు. వ్యవసాయోత్పత్తులను పెంచి, రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించడం ద్వారా దేశంలోని పేదలకు అన్నం పెట్టాలన్న ప్రణాళికలకు అడుగులు పడడం లేదు. సహజంగానే వ్యవసాయిక దేశమైన భారత్‌లో ఉన్న నేలలు అన్ని పంటలకు అనువుగా ఉన్నాయి. సహజవనరులు కూడా ఉన్నాయి. పరిమితంగా ఉన్న వనరులను సమర్థవంతంగా ఉపయోగించడం వంటి విధానాలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పాటించట్లేదు. పథకాల పేరుతో పంచడం తప్ప, ఆదాయం పెంచే మార్గాలను అన్వేషించడం లేదు. నీటి వనరులను సద్వినయోగం చేసే దిశగా సాగడం లేదు. వ్యవసాయోత్పత్తులు పెరుగుతున్నా వాటిని ప్రజలకు చేరవేయడంలో ప్రభుత్వాలు విఫలం అవుతున్నాయి. అలాగే వ్యవసాయ అనుబంధ రంగాలను ప్రోత్సహించి..వేదేశీ మారక ద్రవ్యం సంపాదించేలా ప్రణాళికలు లేకుండా పోయాయి. వ్యవసాయ అభివృద్ధి, పరిశ్రమల అభివృద్ధి కుంటుపడటమే ధరలు నానాటికీ పెరగడానికి కారణంగా చూడాలి. ఇబ్బడిముబ్బడిగా ఉచిత పథకాలు, డబ్బుల పందేరంతో ప్రజలను సోమరులుగా తయారు చేస్తున్నారు. అన్నింటికీ ప్రభుత్వాలపై ఆధారపడేలా చేస్తున్నారు. పేదరికానికి మూలం ప్రభుత్వ విధానాలే అన్నది గుర్తించడం లేదు. ప్రజలను దేశ ఉత్పత్తిలో భాగస్వాములుగా చేయడం అన్నది పక్కన పెట్టేశారు. ప్రజలను చైతన్యవంతులుగా, విజ్ఞానవంతులుగా, ఆలోచనా పరులుగా, అవగాహనాపరులుగా చేస్తే తమకు ముప్పు అన్న ఆలోచనలో రాజకీయ పార్టీల నేతలు, పాలకులు ఉన్నారు. భారతదేశంలో ఆర్థిక, సామాజిక, రంగాల అభివృద్ధి జరుగుతుందని అనుకుంటున్నా అది ఎంతన్నది ...మన ఆర్థికాభివృద్దిని లెక్కలేసుకుంటే కొంతేనని తేలుతుంది. భారతదేశ ఆర్థిక వ్యవస్థ నానాటికీ దిగజారి చివరకు ఎటుదారితీస్తుందోఅన్న భయం కలుగుతోంది. దారిద్య్ర సూచికలో భారతదేశం 107వ స్థానానికి పడిపోయింది. ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో దేశ స్థితిని దారిద్య్రం వైపు, దివాళాకోరుతనం వైపు చూడడానికి ఒక అవకాశం కలిగింది. ఈ విధంగా భారతదేశం దిగజారిపోవడానికి కారణం పాలకవర్గం తీసుకుంటున్న తిరోగమన చర్యలే అని చెప్పక తప్పదు. కార్పొరేట్ శక్తులు, బ్యాంకులకు డబ్బులు ఎగవేసిన వాళ్ళు, అవినీతి అధికారులు, దోపిడీని కొనసాగిస్తున్న రాజకీయ నాయకులే అత్యధికం. భారతదేశం ఎందుకు ఆర్థికంగా సంక్షోభంలో వుందని పరిశీలిస్తే పాలకుల తిరోగమన విధానాలు కారణంగా చెప్పుకోవాలి. వ్యవసాయ పశుగుణాభివృద్ధి ద్వారా భారతదేశ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసే అవకాశాలను ఎవరు కూడా పట్టించు కోవడం లేదు. గ్రామీణ అర్థిక వ్యవస్థకు ఊతంగా ఉండే వ్యవసాయ రంగాన్ని,పాడి పరిశ్రమను శాస్త్రీయంగా అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వాలు కృషి చేయడం లేదు. రైతులను, రైతు కూలీలను నిరంతరం సంక్షోభంలో ముంచుతున్నారు. దేశంలో వ్యవసాయ భూమి విస్తరించట్లేదు. పేద ప్రజలకు భూములు ఇవ్వడంలేదు. పాలకవర్గాలు వీటన్నింటినీ విస్మరించడం వల్లే ఈ రోజున పేదరికం పెరిగిపోతోంది. వ్యవసాయాన్ని అభివృద్ధి చేసే వివిధ ప్రణాళికలు కేవలం కాగితాలకే పరిమితం అయ్యాయి. వ్యవసాయ రంగంలో అధిక ఉత్పత్తి సాధించడం, ఆహార వస్తువుల ధరలస్థిరీకరణ సాధించడం,పేద ప్రజలకు ఆహార భద్రత కలిగించడం, వ్యవసాయదారులు, వినియోగదారుల ప్రయోజనాల మధ్య సమతూకం సాధించడం వంటివి ముందుకు సాగడం లేదు. ముఖ్యంగా సంస్కరణలు వృద్ధిరేటును పెంచినప్పటికి నిరుద్యోగ నిర్మూలనకు పెద్దగా తోడ్పడలేదు. ముఖ్యంగా సంఘటిత రంగంలో ఉపాధి తగ్గిపోతున్నది. రెగ్యులర్ ఎంప్లాయీస్ తగ్గుతూ క్యాజువల్ లేబర్ పెరుగుతున్నారు. క్యాజువల్ లేబర్‌ను, ప్రభుత్వ ఉద్యోగులను రెగ్యులర్ ఉద్యోగులుగా మార్చకపోవడం వలన వారు అభద్రతలో వున్నారు.సమగ్రాభివృద్ధి చెందాలి అంటే పారిశ్రామిక అభివృద్ధి ద్వారానే సాధ్యమని గుర్తించి ముందుకు సాగాలి. వ్యవసాయఅభివృద్ధికి చర్యలు తీసుకోవాలి. విప్లవాత్మక చర్యలకు పూను కోవాలి. అలాగే పాడి రంగాన్ని, కోళ్ల పరిశ్రమల అభివృద్ధి తదితర రంగాలను ప్రోత్సహించాల్సి ఉంది. దేశంలో ఉత్పత్తి రంగాల్లో మాంద్యం పెరిగింది.పారిశ్రామికాభివృద్ధి పూర్తిగా పడకేసింది. పెట్టుబడులు లేవు, పరిశ్రమలు లేవు, ఉపాధి కల్పన లేదు. మరోవైపు పెద్దఎత్తున ఉద్యోగాలు పోయాయి. ప్రభుత్వ ఉద్యోగాల్లో ఖాళీలను భర్తీ చేసిన పాపాన పోలేదు. విద్యాధికులైన యువతకు సంపాదనా మార్గాలను పూర్తిగా మూసేశారు. మరీ ముఖ్యంగా బడుగు, బలహీనవర్గాల ఆర్థికస్థితిని చావుదెబ్బ తీశారు. వాళ్ల భవిష్యత్తును అనిశ్చితిలోకి నెట్టారు. ఇవన్నీ దృష్టిలో పెట్టుకుని ముందుకు సాగితే తప్ప మన ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసుకోలేం.

# 317 జిఓ దారెటు?

హైదరాబాద్,తెలంగాణ రాష్ట్రం కోసం ఆనాడు ఉద్యోగ ఉపాధ్యాయ వర్గాలు నీళ్లు, నిధులు, నియామకాలు, స్థానికత కోసం పోరాటం చేసిన మాట నిజమే. తెలంగాణ రాష్ట్రంలో పని చేస్తున్న ఉద్యోగులు, అలానే నిరుద్యోగ యువకులు ఉమ్మడి ఆంధ్ర రాష్ట్రంలో, తెలంగాణ జిల్లాలోనూ స్థానిక కోటా కింద 80%, స్థానికేతర్ల కోటా కింద 20 శాతంగా ఉండేది. కానీ ఆనాడు చేసుకున్న పెద్దమనుషుల ఒప్పందం పత్రంలో ఈ అంశం లేని లేదు. కానీ నిరుద్యోగ యువకులకు ఉద్యోగ కల్పనలో జరుగుతున్నటువంటి అన్యాయానికి తెలంగాణ తొలి దశ ఉద్యమం 1969లో ప్రభుత్వ నిరుద్యోగుల జరుగుతున్నటువంటి అన్యాయంపై పోరాటం చేయడం జరిగింది. దాని తర్వాత జరిగిన పరిణామాలకు అనుగుణంగా 610 జిఓను ఆనాడు ఉన్నటువంటి రాష్ట్ర ప్రభుత్వం తీసుకొని రావటం జరిగింది. ఈ జిఓ వల్ల తెలంగాణ, ఆంధ్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఒక విభజన రేఖ ఏర్పడింది. కానీ 610 జిఓను ఆనాటి ఉన్నటువంటి రాష్ట్ర ప్రభుత్వం ఏనాడు కూడా పట్టించుకోకుండా ఆ జిఓ ఏకంగా తుంగలో తొక్కి, తిరిగి వారు ఏదైతే అనుకున్నారో అదే రకంగా నియామకాలు, పదోన్నతులు ఇవ్వడం కూడా జరిగింది. దాని తర్వాత తెలంగాణ నాన్- గెజిటెడ్ ఉద్యోగుల సంఘం 610 జిఓపై తీవ్రంగా కొట్లాడడంతో పాటు తెలంగాణలో ఉన్న 10 జిల్లాలలో ఉద్యోగులతో పెద్ద ఎత్తున బైక్ ర్యాలీలు చేసి అన్ని జిల్లాలలో నిరసన కార్యక్రమాలు చేయడం జరిగింది.దాని తర్వాత జరిగిన పరిణామాలు తెలంగాణ ఉద్యమం ఉధృతస్థాయిలో నడుస్తున్న క్రమంలో హైదరాబాదు జిల్లాను 14 ఎఫ్ పేరిట ఫ్రీ జోన్ చేయడం జరిగింది. దీని మూలాన తెలంగాణ మలిదశ ఉద్యమం అటు ఉద్యోగులు, ఉస్మానియా విద్యార్థులు, తెలంగాణ రాష్ట్ర సమితి నేతలు పెద్ద ఉద్యమాన్ని చేశారు. ఉద్యమం తీవ్రస్థాయి చేరడం హైదరాబాద్ ఫ్రీజోన్ అంశాన్ని ప్రభుత్వం పక్కన పెట్టడంతో పాటు రాజకీయ పరిణామాలు ఆనాడు ఉద్యోగులు, రాజకీయ పార్టీలు, నిరుద్యోగులు, విద్యార్థులు ఉవ్వెత్తున చేసినటువంటి తెలంగాణ ఉద్యమంలో భాగంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో జరిగిన రాజకీయ పరిణామాలలో భాగంగా ఆనాటి ఉన్న యుపిఎ సర్కార్ తెలంగాణ రాష్ట్రాన్ని ప్రకటించడం జరిగింది. తెలంగాణ రాష్ట్రం జూన్ 2, 2014 నాడు ఆవిర్భావమైంది. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావం అయిన తర్వాత పరిపాలన సౌలభ్యం కోసం ఆనాడు ఉన్నటువంటి రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణలో ఉన్న పది జిల్లాల నుంచి 2016 అక్టోబర్ 11 నాడు 31 జిల్లాలతో పాటు దాని తర్వాత అదనంగా మరో రెండు జిల్లాలు మొత్తం కలిపి 33 జిల్లాలుగా బిఆర్ఎస్ ప్రభుత్వం చేసింది.2016 అక్టోబర్ 11 దసరా నాడు కొత్త జిల్లాలు అట్టహాసంగా ప్రారంభించుకోవడం ఆనాడు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పండుగ వాతావరణం ఉంటే ఒక్క ఉద్యోగుల లోకం మాత్రం పండగ లేకుండా నూతన జిల్లాలకు 10 జిల్లాల్లో ఉన్న ఉద్యోగులను సర్దుబాటు చేస్తూ ఆర్డర్ టూ సర్వ్ పేరుతో ఉద్యోగులను నూతన జిల్లాలకు తరలించారు. తెలంగాణలో అప్పుడున్న పాత జిల్లాలు తెలంగాణలో పనిచేస్తున్న ఉద్యోగులను కొత్త జిల్లాల పరిధిలో సర్దుబాటు చేయడం జరిగింది. కానీ జిల్లాలలో ఎక్కడ కూడా జనాభా నిష్పత్తి ఆధారంగా ఉద్యోగులను క్యాడర్ స్ట్రెంత్ నిర్ణయం చేయలేకుండా ఉద్యోగస్థులను సర్దుబాటు చేశారు. జనాభా నిష్పత్తి ప్రకారం అన్ని జిల్లాలలో చేసినట్లయితే ఉద్యోగ ఉపాధి అవకాశాలు ఎక్కువ జరిగి ఉండేవి అని ఆనాడు ఉద్యోగ ఉపాధ్యాయ వర్గాల్లో ఒక వాదన కూడా ఉంది. నూతన జిల్లాలతో పాటు అన్ని శాఖలు జిల్లాలో



ఏర్పడినప్పటికీ ఉమ్మడి జిల్లాలలో కొత్త జిల్లాలు ఏర్పడి ఆర్డర్ టు సర్వ్ ఉద్యోగులను తాత్కాలిక బదిలీలు చేశారు. ఆ బదిలీలు రాబోయే కాలంలో శాశ్వత బదిలీలుగా మార్చబడ్డాయి. దాని తర్వాత 33 జిల్లాలను అప్పుడున్న రాష్ట్ర ప్రభుత్వం ఏడు జోన్లుగా రెండు మల్టీజోన్లుగా చేశారు.ఏడుజోన్లలో బాసర, భద్రాద్రి, కాళేశ్వరం, రాజన్న సిరిసిల్ల, చార్మినార్, జోగులాంబ, యాదాద్రి జోన్లుగా రెండు మల్టీ జోన్లుగా మల్టీ జోన్‌లో బాసర, భద్రాద్రి, కాళేశ్వరం, రాజన్న సిరిసిల్లలు, మల్టీ జోన్ రెండు పరిధిలో చార్మినార్, జోగులాంబ, యాదాద్రిగా చేస్తూ రాష్ట్రపతి ఉత్తర్వుల కోసం పంపించడం దాన్ని రాష్ట్రపతి ఆమోదించడం దాని ద్వారా ఆనాడు ఉన్న ప్రభుత్వం తీసుకొచ్చిన ఉద్యోగ వర్గాల్లో కలకలం రేపిన జిఓ 317 దాని ఆధారంగా ఉద్యోగులను సర్దుబాటు చేయాలని ఆనాడు ఉన్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, అధికారులు నిర్ణయించారు. అప్పటికే పాత స్థానంలో కొనసాగుతున్నటువంటి జోన్ 5, జోన్ 6 ఆధారంగా చేస్తూ ఉద్యోగులను సర్దుబాటు చేయాల్సి ఉండగా అవేవీ పట్టించుకోకుండా నూతనంగా తీసుకొని వచ్చినటువంటి 317 జిఓ ఆధారంగా ఉద్యోగులను సర్దుబాటు చేయాలని నిర్ణయం తీసుకున్నారు. రాష్ట్రంలో పని చేస్తున్న ఉద్యోగులను నాలుగు భాగాలుగా విభజించి చూస్తూ జిల్లా స్థాయి ఉద్యోగులు, జోనల్ స్థాయి ఉద్యోగులు, మల్టీ జోనల్ స్థాయి ఉద్యోగులు, రాష్ట్ర స్థాయి ఉద్యోగులుగా విభజించారు. దాని ఆధారంగానే ఉద్యోగులను సర్దుబాటు చేయాలని ఉద్యోగుల సమాచారాన్ని సేకరించడం మొదలు పెట్టింది.దాని ద్వారా ఉద్యోగం చేస్తున్నటువంటి సీనియర్ ఉద్యోగులలో ఇబ్బంది తలెత్తకుండా జూనియర్ స్థాయిలో పనిచేస్తున్నటువంటి ఉద్యోగస్థులు మాత్రం తీవ్రంగా నష్టపోవడం జరిగింది. దానివల్ల చాలామంది ఉద్యోగులు వారి స్థానికత కాకుండా వేరే జిల్లాలకు శాశ్వత ప్రాతిపదికన సర్దుబాటు చేయడం జరిగింది. దీని వల్ల చాలా మంది ఉద్యోగులు వారి స్థానికతను కోల్పోవడం కూడా జరిగింది. నూతన జిల్లాలు ఏర్పడినప్పుడు, అలాగే 317 జిఓ ఆధారంగా తెలంగాణ రాష్ట్రంలో ఉద్యోగులను రెండుసార్లు సర్దుబాటు చేశారు. ఈ జిఓ ద్వారా అసలు రాష్ట్రపతి ఉత్తర్వులకు అనుగుణంగా కాకుండా ఒక జిల్లా ఉద్యోగిని రాష్ట్రంలో 33 జిల్లాలలో బదిలీ చేయడం జరిగింది. మొదటి జోన్‌లో పనిచేస్తున్న ఉద్యోగుల రెండో జోన్లో, రెండో జోన్‌లో పనిచేస్తున్న ఉద్యోగులను మొదటి జోన్ లో ఇలా శాశ్వత ప్రాతిపదికన బదిలీలు చేయడం జరిగింది.దీనివల్ల అసలు తెలంగాణ కోసం ఉద్యోగులు చేసిన పోరాటానికి ఫలితం లేకుండా స్థానికంగా ఉద్యోగం చేయకపోగా వారు వేరే జిల్లాలకు బదిలీ చేయడం ద్వారా ఉద్యోగులు తీవ్ర మనోవేదన గురికావడంతో పాటు వారి స్థానికతపై పెద్ద చర్చ ఉద్యోగ వర్గాల్లో

# కోడెల శివప్రసాద్ గౌరవానికి భంగం వాటిల్లదు

నరసరావుపేట,తెలుగుదేశం పార్టీలో ఏపీ అసెంబ్లీ మాజీ స్పీకర్ డాక్టర్ కోడెల శివప్రసాదరావుకి ఎప్పుడూ సముచిత స్థానం ఉంటుందని పల్నాడు జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. ఆయన విగ్రహాన్ని గౌరవప్రదంగా ఏర్పాటు చేస్తామని అన్నారు. తెలుగుదేశం పార్టీతో దశాబ్దాలుగా అనుబంధం ఉన్న ఆయనకు గౌరవ మర్యాదల్లో ఎక్కడా భంగం వాటిల్లదని ఆయన పేర్కొన్నారు. అయితే కోడెల విగ్రహాన్ని దొంగచాటుగా అర్ధరాత్రుళ్లు పెట్టాల్సిన అవసరం లేదని మంత్రి గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు. కోడెల విగ్రహాన్ని అన్ని అనుమతులతో త్వరలోనే గౌరవప్రదంగా ప్రతిష్టిద్దామన్నారు. కానీ కొన్ని శక్తులు సమస్యలు సృష్టించేందుకు యత్నం చేస్తే మాత్రం సహించేది లేదని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ హెచ్చరించారు. నరసరావుపేటలోని ప్రభుత్వాసుపత్రిలో కోడెల శివప్రసాదరావు విగ్రహాన్ని ఇటీవల ఆయను అభిమానులు ఏర్పాటు చేశారు. అయితే అనుమతి లేదంటూ మున్సిపల్ ఉన్నతాధికారులు ఆ విగ్రహాన్ని తొలగించారు. ఈ వ్యవహారంపై కోడెల శివప్రసాదరావు కుమారుడు కోడల శివరామ్ ఇప్పటికే స్పందించారు. తెలుగుదేశం పార్టీ స్థాపించిన నాటి నుంచి ఆయన తుది శ్వాస విడిచే వరకు పార్టీలో నిబద్ధతతో పని చేశారని కోడెల శివరామ్ ఈ సందర్భంగా గుర్తు చేశారు. కోడెల విగ్రహం తొలగింపు సందర్భంగా ఆయన అభిమానులు ఇప్పటికే నిరసన చేపట్టిన సంగతి తెలిసిందే. దీంతో పల్నాడు జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి, విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ పైవిధంగా స్పందించారు. కోడెల వర్ధంత్రి సందర్భంగా ఆయన విగ్రహాన్ని లింగంగుంట్ల ప్రభుత్వాసుపత్రి ఆవరణలో ఆయన అభిమానులు ఏర్పాటు చేసిన విషయం విదితమే. మరోవైపు ఈ వ్యవహారంపై ఏపీ అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు సైతం స్పందించారు. కోడెల శివప్రసాదరావు విగ్రహం తొలగించడంపై స్పీకర్ అయ్యన్నపాత్రుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. నరాసరావుపేటలో ప్రభుత్వాసుపత్రి ఏర్పాటు కోసం గతంలో కోడెల శివప్రసాదరావు చేపట్టిన చర్యలను ఈ సందర్భంగా ఆయన వివరించారు. ఆయన ఎక్కడ.. ఏ పదవిలో ఉన్నా ఆ పదవికే వన్నె తెచ్చిన ఘనత కోడెల శివప్రసాదరావుదని అన్నారు. ఆయన గౌరవానికి భంగం వాటిల్లదని అన్నారు.

# దేశంలో అత్యంత స్వచ్ఛమైన గాలి విచే నగరాలివే..!

న్యూఢిల్లీ: దీపావళి పండుగ తరువాత దేశ వ్యాప్తంగా వాయు కాలుష్యం భారీగా పెరిగింది. ముఖ్యంగా దేశ రాజధాని ఢిల్లీలో ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్(ఏక్యూఐ) 400 దాటింది. ఇది చాలా ప్రమాదకర స్థాయి. ఒక్క ఢిల్లీలోనే కాదు.. చాలా నగరాల్లో ఇదే పరిస్థితి నెలకొంది. కాలుష్యపూరితమైన గాలిలో ప్రజలు జీవించాల్సిన పరిస్థితి నెలకొంది. అయితే, దేశంలోనే అత్యంత స్వచ్ఛమైన గాలి ఉన్న నగరం/నగరాలు ఏంటో తెలుసా? ఉత్తమ గాలి నాణ్యత ఉన్న నగరం ఏది? దేశంలో స్వచ్ఛమైన గాలి ఉన్న టాప్ 10 నగరాలు/ప్రాంతాల పేర్లు ఇప్పుడు తెలుసుకుందాం..

చన్నరాయపట్నం..

కర్ణాటకలోని హసన్ జిల్లాలో ఉన్న చన్నరాయపట్నం నగరంలో అత్యంత స్వచ్ఛమైన గాలి ఉంది. అందుకే ఈ ప్రాంతం టాప్ 1 లో నిలిచింది. చన్నరాయపట్నంలోని సోమవారం ఉదయం 8 గంటలకు 8 పాయింట్స్‌గా నమోదైంది.

బిష్ణుపూర్..

పరిశుభ్రమైన గాలి ఉన్న నగరాల జాబితాలో పశ్చిమ బెంగాల్‌లోని బిష్ణుపూర్ రెండో స్థానంలో ఉంది. సోమవారం ఉదయం 8 గంటలకు బిష్ణుపూర్ ఏక్యూఐ 10 పాయింట్స్ నమోదైంది.

ఈ 3 నగరాల్లో 11..

అస్సాంకు చెందిన సిల్చార్, మణిపూర్‌కు చెందిన కక్చింగ్, కర్ణాటకలోని బేలూర్ నగరం మూడవ స్థానంలో ఉన్నాయి. ఈ ప్రాంతాల్లో సోమవారం ఉదయం 8 గంటలకు 11 పాయింట్స్ నమోదైంది.

కోహిమా..

నాగాలాండ్ రాజధాని కోహిమా పరిశుభ్రమైన గాలిలో ఆరవ స్థానంలో ఉంది. ఇక్కడ సోమవారం ఉదయం 8 గంటలకు 12 గా నమోదైంది.

హసన్, ఇంఫాల్..

దేశంలోని స్వచ్ఛమైన గాలిలో కర్ణాటకలోని హసన్ నగరం, మణిపూర్ రాజధాని ఇంఫాల్ కూడా టాప్ 10లో ఉన్నాయి. ఈ రెండు నగరాల్లో సోమవారం ఉదయం 8 గంటలకు ఏక్యూఐ 13 నమోదైంది.

ఐజ్వాల్..

మిజోరం రాజధాని ఐజ్వాల్‌లో కూడా గాలి చాలా శుభ్రంగా ఉంది. గాలి నాణ్యత ఆధారంగా ఐజ్వాల్ తొమ్మిదవ స్థానంలో ఉంది. సోమవారం ఉదయం 8 గంటలకు ఐజ్వాల్‌లో ఏక్యూఐ 14 నమోదైంది.

మదనపల్లి..

పరిశుభ్రమైన గాలి ఉన్న మొదటి 10 నగరాల్లో ఆంధ్రప్రదేశ్‌లోని మదనపల్లి 10వ స్థానంలో ఉంది. ఇక్కడ సోమవారం ఉదయం 8 గంటలకు ఏక్యూఐ 15 పాయింట్స్ నమోదైంది.

# మహారాష్ట్ర ఎన్నికల్లో కీలక పరిణామం

అమరావతి,ఎన్నికలకు ముందు మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో కీలక పరిణామం చోటు చేసుకున్నది. డీజీపీ రష్మీ శుక్లాను కేంద్ర ఎన్నికల సంఘం బదిలీ వేటు వేసింది. తక్షణం ఆదేశాలు అమలులోకి వస్తాయని కేంద్ర ఎన్నికల సంఘం ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది. కాంగ్రెస్ సహా రాజకీయ పార్టీల ఫిర్యాదు మేరకు ఎన్నికల సంఘం ఫిర్యాదు చేసింది. రష్మీ శుక్లా స్థానంలో వివేక్ ఫన్సాల్కర్‌కు తాత్కాలిక డీజీపీగా బాధ్యతలు అప్పగించారు. రష్మీ శుక్లా స్థానంలో సీనియర్ ఐపీఎస్ అధికారికి డీజీపీగా బాధ్యతలు అప్పగించాలని ఎన్నికల సంఘం మహారాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని ఆదేశించింది. డీజీపీ నియామకం కోసం మంగళవారం మధ్యాహ్నంలోగా ముగ్గురు ఐపీఎస్ అధికారులతో కూడిన జాబితాను పంపాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని ఆదేశించింది. ఇటీవల జరిగిన సమీక్ష సమావేశంలో సీఈసీ రాజీవ్ కుమార్ అధికారులు నిష్పక్షపాతంగా ఉండడంతో పాటు విధులను నిర్వర్తించే సమయంలో పక్షపాతంగా కనిపించకుండా చూసుకోవాలని హెచ్చరించారు. అక్టోబర్ 259న రాజీవ్ కుమార్ మహారాష్ట్రలో రాజకీయ ప్రేరేపిత నేరాలపై ఆందోళన వ్యక్తం చేశారు. ఆయా ఘటనలపై కఠిన చర్యలు తీసుకోవాలని డీజీపీ రష్మీ శుక్లాను ఆదేశించారు. ఇటీవల ఎన్సీపీ నేత బాబా సిద్ధిఖీ హత్య రాజకీయంగా సంచలనం సృష్టించింది. అక్టోబరు 12న బాంద్రా ఈస్ట్‌లో ముగ్గురు ముష్కరులు ఆయనను కాల్చి చంపిన విషయం తెలిసిందే.

## కాళోజీ వర్సిటీలో హోమియో ఎండి

హైదరాబాద్,కాళోజీ నారాయణ రావు హెల్త్ యూనివర్సిటీలో ఎండీ హోమియో కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు అధికారులు వెల్లడించారు. 2024-25 విద్యాసంవత్సరానికి గానూ మేనేజ్‌మెంట్ కోటాలో ప్రవేశాలు కల్పించనున్నట్లు తెలిపారు.

# దున్నమిద వానపడ్డట్లుంటుంది

అమరావతి,ఏపీలో జరుగుతున్న అత్యాచారాలు, హత్యలపై కూటమి ప్రభుత్వం మౌనం దున్నపోతు మీద వాన పడ్డట్లుందని వైసీపీ అధికార ప్రతినిధి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత సుమారు వంద మంది మహిళలు,బాలికలు, చిన్నారులపై దౌర్జన్యాలు జరిగాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఒక్క సంఘటన జరిగిన రోజే తీవ్రంగా ప్రతిస్పందించనట్లయితే వంద ఘటనలు జరిగేవి కావని ఆరోపించారు. ప్రభుత్వంలో ఉన్న పెద్దలు మాటలకు మాత్రమే పరిమితమయ్యారని విమర్శించారు. ప్రతిరోజు జగన్‌ను దూషించడమే తప్ప, టీడీపీ రాష్ట్రానికి ఎలాంటి మేలు చేయడం లేదని అన్నారు. ఏపీ హోంమంత్రి శాంతి భద్రతల విషయంలో విఫలమైందని అంగీకరిస్తూ డిప్యూటీ సీఎం పవన్ పరోక్షంగా ఒప్పుకున్నారని పేర్కొన్నారు. శాంతి భద్రత్రల్లో విఫలం చెందడం వల్ల ప్రభుత్వం నుంచి వైదొలగాలనిడిమాండ్ చేశారు. పోలీసులకు స్వేచ్ఛ ఇవ్వకుండా నిందలు వేయడం సబబుకాదని సూచించారు. దిశా చట్టాన్ని అమలు చేసి నేరస్థులకు కఠిన శిక్షలు వేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం డైవర్షన్ పాలిటిక్స్ మానుకోవాలని కోరారు.

# మార్పులకు అనుగుణంగా

# రైతులను ప్రోత్సహిస్తున్నాం

అమరావతి, వ్యవసాయపరంగా వస్తున్న మార్పులకు అనుగుణంగా రైతులను ప్రోత్సహిస్తామని ఎంపీ కేశినేని శివనాథ్ అన్నారు. డ్రోన్లను ఉపయోగించి వ్యవసాయ పద్ధతులు అవలంబించేలా శిక్షణ ఇస్తామని.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని ఆయన చెప్పారు. మంగళవారం ఎన్టీఆర్ జిల్లా అభివృద్ధిపై ఎంపీ కేశినేని అధ్యక్షతన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ.. ఈరోజు సమీక్షలో అనేక అంశాలపై చర్చించామని.. ఎన్టీఆర్ జిల్లా వ్యాప్తంగా వైద్యంపై ప్రత్యేక దృష్టి పెట్టామని తెలిపారు. అన్ని పీహెచ్.సి సెంటర్లో అవసరమైన వైద్య సేవలు అందించేలా చర్యలు తీసుకుంటామన్నారు. అన్ని పీహెచ్‌సీ సెంటర్లను పూర్తిగా ఆధునీకరిస్తామని వెల్లడించారు. దీనిపై వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్‌తో కూడా ఇప్పటికే మాట్లాడి నిధుల అంశాలను కూడా ప్రస్తావించామని చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును కూడా కలిసి అన్నీ వివరిస్తామన్నారు. కూటమి ప్రభుత్వంలో పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించేలా చూస్తామని స్పష్టం చేశారు. అంగన్వాడీ కేంద్రాలు అనేకం అద్దె భవనాలు ఉన్నాయని.. వాటికి సొంతభవనాలు అవసరం ఉందన్నారు. మారుమూల గ్రామాల్లో కూడా తాగునీటి అవసరాలు తీర్చే విధంగా ప్రత్యక్ష చర్యలు చేపడతామన్నారు. ప్రతి పాఠశాలలో మెరుగైన విద్యను అందిస్తామన్నారు. ప్రతి స్కూల్లో ఆట స్థలం ఉండాలని భావిస్తున్నామని.. దానికి తగ్గట్టు అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. రూరల్ డెవలప్మెంట్‌లో కూడా ఎన్నో పథకాలు అమలులో ఉన్నాయన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పరిశ్రమలు ఏర్పాటు చేసి ఉపాధి అవకాశాలు మెరుగుపరుస్తామని చెప్పారు. ఎన్టీఆర్ జిల్లా వ్యాప్తంగా పరిశ్రమలు ఏర్పాటు చేస్తామన్నారు. ఎమ్ఎస్ఎమ్ఈ ద్వారా బ్యాంకు నుంచి రుణాలు కూడా అందించేలా చేస్తామన్నారు. వచ్చే రెండు సంవత్సరాల్లో అమరావతి అభివృద్ధిని అందరూ చూస్తారని తెలిపారు. వచ్చే రెండేళ్లలో ఎన్టీఆర్ జిల్లాలో పారిశ్రామిక అభివృద్ధి కూడా చూస్తామన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేసే పథకాలు కూడా గ్రామీణ ప్రాంత ప్రజలకు వర్తింపజేసి ఆర్థిక పురోగతి సాధించేలా చూస్తామన్నారు. వరదల సమయంలో అందరూ కలిసి కట్టుగా పని చేశారని.. ఇదే విధంగా జిల్లా అభివృద్ధిలో అందరూ సమన్వయంతో పని చేయాలని ఎంపీ కేశినేని శివనాథ్ పిలుపునిచ్చారు.

# తేడాను గమనిస్తున్నారు!

అమరావతి,చంద్రబాబునాయుడు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలట్లో సాగిస్తున్న పర్యటనలు ఏవిధంగా సాగుతున్నాయి. ఇదే తరహా టూర్లు సుమారు ఆరునెలల కిందట జరిగిఉంటే.. ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి పర్యటనకు వచ్చి ఉంటే పరిస్థితి ఎలా ఉండేది. ప్రజలు బేరీజు వేసుకుంటున్నారు. జగన్ ఊర్లలో పర్యటనకు వస్తే దాదాపు అప్రకటి కర్ఫ్యూ వాతావరణం ఉండేదని.. దుకాణాలు మూసివేయడం దగ్గరినుంచి రోడ్ల పక్కన బ్యారికేడ్లు పరదాల వరకు ఎన్నో ఆంక్షలుండేవని.. ఇప్పుడు ఒక ప్రజల్లో కలిసిపోయే ప్రజానాయకుడు వచ్చివెళ్లినట్టుగా ఉంటున్నదని ప్రజలు భావిస్తున్నారు. ప్రత్యేకించి దీపం 2 పథకం ప్రారంభం సందర్భంగా చంద్రబాబునాయుడు పర్యటన, ఆయన వ్యవహరించిన తీరు, ప్రజల్తో ఆయన కలిసిమెలిసి స్పందించిన వైనం ఇవన్నీ కలిసి ప్రజల్లో నాయకుడిగా ఒక భిన్నమైన ఇమేజ్ ను తీసుకువచ్చాయి. చంద్రబాబు దీపం 2 కింద ఉచిత గ్యాస్ సిలిండర్ ను పంపిణీ చేసిన తర్వాత.. తానే స్వయంగా వారి ఇంట్లో గ్యాస్ స్టవ్ మీద టీ కాచారు. ఈ టీని మంత్రులు నాదెండ్ల మనోహర్, అచ్చెన్నాయుడు, కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు అందరూ తాగారు.నాయకులు టీ కాఫీలు కాయడం, దోసెలు పోయడం, షేవింగ్ చేయడం వంటి చిన్నెలు ఎన్నికల ప్రచార సమయంలో ప్రదర్శిస్తూ ఉంటారు. ఒకసారి గెలిచారంటే.. ఇక అయిదేళ్లపాటూ కనీసం ప్రజల్తో దగ్గరగా కలవడానికి కూడా ఇష్టపడరు. ప్రజలతో ఆత్మీయంగా మెలగడం అనేది ఉండదు గాక ఉండదు. కానీ చంద్రబాబునాయుడు– పేదవాడి ఇంటికి వచ్చిన ఒక సింపుల్ అతిథిలాగా వారి ఇంట్లో తానే టీ కాచి అందరికీ ఇవ్వడం గొప్ప విషయం. ఇలాంటి సందర్భాల్లోనే జగన్ పాలన ఎలా ఉండేదో జనం గుర్తు చేసుకుంటున్నారు.జగన్ జిల్లాలకు వచ్చి కార్యక్రమాల్లో పాల్గొంటే.. ఆ తరహానే వేరుగా ఉండేది. జగన్మోహన్ రెడ్డి ఒక ఊరికి వస్తున్నారంటే.. ముందుగా స్పెషల్ పోలీసులు వస్తారు. ఏ సీఎం వచ్చినా ఇంతే కదా అని అనుకోవచ్చు. కానీ.. జగన్ పాలనకాలంలో.. ఆయన రోడ్డు మార్గంలో సభావేదిక దాకా వెళ్లేలా ప్రోగ్రాం ఉంటే ప్రజల జీవితం కష్టాలమయమే. ఆ రోడ్డుకు రెండు వైపులా ఉండే దుకాణాలను మూయించేస్తారు. ఆ రోడ్డుకు రెండు వైపులా ఉండే చెట్లను నరికించేస్తారు. రోడ్డుకు రెండు వైపులా బారికేడ్లు ఏర్పాటుచేసి పరదాలు కూడా కట్టేస్తారు. అందుకే జగన్ పరదాల ముఖ్యమంత్రిగా పేరు తెచ్చుకున్నారు.అన్నింటికంటె ముఖ్యమేంటంటే.. లబ్ధిదారులు సభకు రావాల్సిందే తప్ప.. జగన్ ఇళ్లకు వెళ్లరు. (కేవలం, ఓడిపోయిన తర్వాత చావు ఇళ్లల్లో పరామర్శకు మాత్రమే వెళుతున్నారు). చంద్రబాబునాయుడు అలా కాదు. పథకాల్ని వారి ఇంటికి వెళ్లి అందిస్తున్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే పెంచిన పెన్షన్లు ఇవ్వడం నుంచి ఇలాగే చేస్తున్నారు. అందుకే ఈ పాలనలో చంద్రబాబునాయుడు పర్యటనలకు, జగన్ పర్యటనలకు ఉన్న తేడాను ప్రజలు స్పష్టంగా గుర్తిస్తున్నారు!!

### బేస్‌బాల్‌ఆడుతూ విద్యార్థి మృత్యువాత

నిర్మల్, బేస్ బాల్ ఆడుతూ ఓ విద్యార్థి మృత్యు ఒడిలోకి చేరాడు. ఈ విషాదకర సంఘటన మంగళవారం ఉదయం నిర్మల్ జిల్లాలో చోటు చేసుకుంది. నిర్మల్ జిల్లా కేంద్రంలోని ఎంజేపీ పాఠశాలలో తొమ్మిదవ తరగతి విద్యార్థి ఫయాజ్ హుస్సేన్ ఉదయం బేస్ బాల్ ఆడుతూ అస్వస్థతకు గురయ్యాడు.

# అక్రమాల మిషన్ – వక్రమార్గంలో అక్రమ దూత

సమాజంలోని అనాథలు.. అభాగ్యులను అక్కున చేర్చుకొని.. ప్రత్యక్షంగానో.. పరోక్షంగానో వారికి అండగా నిలవాలన్న సదుద్దేశంతో పరిశుద్ధాత్ముడి విశ్వాసులు వేలకోట్లను విదేశాల నుంచి విరాళాలుగా పంపుతున్నారు సమాజ శ్రేయస్సు కోరి.. తాము సంపాదించిన మొత్తంలో ఒక భాగం విరాళంగా అందిస్తున్న సహృదయులను వంచించి.. వక్రమార్గంలో ఆ సొమ్మును విలాసాలు.. దర్జాలకు వాడుకుంటూ.. అక్రమ వ్యాపారాలు సాగిస్తున్న ఓ దూత తీరు పట్ల విమర్శలు వ్యక్తమవుతున్నాయి%ొ% సామాన్యుడిగా ప్రస్థానం ప్రారంభించి.. నేడు వందల కోట్లకు అధిపతిగా మారి రాష్ట్ర స్థాయిలో మిషన్ నడుపుతున్న అక్రమార్కుడి తీరుపై స్థానికులు అనుమానాలు వ్యక్తం చేస్తుండగా.. విదేశీయుల నుంచి వచ్చిన విరాళాలను సైతం పక్కదారి పట్టించినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి%ొ% దేవుడి సేవ పేరిట ట్రస్టును స్థాపించి.. మనీ ల్యాండరింగ్‌కు పాల్పడ టమే కాక.. రియల్ దందా.. వడ్డీ వ్యాపారాలు సాగిస్తున్న మణ్నగూరుకు చెందిన ఘనుడి అక్రమ లావాదేవీలపై విచారణ జరపాలని పలువురు కోరుతున్నారు%ొ% వందల కోట్ల నకిలీ నోట్లను చెలామణి చేయడం ద్వారా కోట్లు కొల్లగొట్టినట్లు సదరు మిషన్ నిర్వాహకుడిపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. %భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, ఆంధ్రప్రభలితన రక్తాన్ని చిందించి, శాంతిమార్గాన్ని నిర్దేశించిన ఏసుప్రభువు ఎందరికో భక్తి మార్గాన్ని నిర్దేశం చేశారు. అంతటి మహానుభావుడు చూపిన భక్తిమార్గాన్ని ఎంచుకొని, సమాజహితం కోరి ప్రభువు బిడ్డలుగా మారి, సేవ చేస్తున్న వారు ఎందరో మనకు తారస పడుతుంటారు. వారిని చూడగానే తెలియని భక్తిభావం మదిలో మెలుగుతుంది.అయితే సమాజసేవ పేరిట ముసుగు తగిలించుకొని అడ్డదారుల్లో అక్రమాలు సాగిస్తున్న వారు, నిజమైన క్రైస్తవ మిషనరీలకు దీటుగా తమ మిషనరీలను నిర్వహిస్తూ, అక్రమార్జనే ధ్యేయంగా ముందుకు సాగుతుండటం క్రైస్తవ విశ్వాసులతో పాటు, సామాన్యులకు సైతం విస్మయం కలిగిస్తోంది.సమాజ సేవ పేరిట అక్రమార్జనకు అలవాటు పడిన వారంతా చీడ పురుగుల్లా మారి, ప్రభువు పట్ల విశ్వాసం చూపే వారిని దోచుకు తింటున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.కాయాకష్టం చేసే ప్రజలకు స్వాంతన చేకూర్చి, ప్రభువు పట్ల విశ్వాసం ప్రదర్శించేలా చేయడంతో పాటు, అభాగ్యులు, అనాథలకు ప్రేమను పంచుతూ, కొందరు నిజాయితీగా కష్ట పడుతూ శాంతిమార్గాన్ని విశ్వవ్యాపితం చేస్తున్నారు. మరికొందరు కాసులు కూడబెట్టుకునే మార్గంగా మార్చుకొని, అబద్ధాల మేడలు కడుతూ, అసత్య ప్రచారాలు సాగిస్తూ అక్రమార్జనే ధ్యేయంగా ముందుకు సాగుతున్నట్లు సాక్షాత్తూ కొందరు విశ్వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

మనీ ల్యాండరింగ్ – రియల్ దందా – వడ్డీ వ్యాపారం

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మణుగూరు కేంద్రంగా ఓ క్రైస్తవ మిషనరీని నడుపుతూ, సామాన్యుడి నుంచి కోట్లాది రూపాయలు పోగేసుకున్న ఓ నిర్వాహకుడి తీరుపై అసలైన క్రైస్తవ పెద్దలు విమర్శలు గుప్పిస్తున్నారు. రెండున్నర దశాబ్దాల కాలంలో వందలకోట్లకు ఎదిగిన సదరు మిషన్ నిర్వాహకుడు, చేయని పాపపు పనులు లేవని వారు విమర్శలు గుప్పిస్తున్నారు.తనకు తానే దైవదూతగా ప్రచారం చేసుకుంటూ, సదరు మిషన్ నిర్వాహకుడు విదేశాల నుంచి వేల కోట్లను విరాళంగా తీసుకు రావడంతో పాటు, చేసేది కొంత – పోగేసుకునేది కొండంత అన్నట్లుగా మారినట్లు వారు ఆరోపిస్తున్నారు.అభాగ్యులు, అనాథలకు సేవ చేయాలన్న తలంపుతో సహృదయంతో విరాళాలు అందిస్తున్న విదేశీ విశ్వాసులను మాయ చేయడమే కాక, పది మందికి సేవల ందించి, వేల మందికి అందించినట్లు ప్రచారం సాగిస్తూ, సరికొత్త పంథాలో అక్రమార్జనకు పాల్పడుతున్నాడని వారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఖమ్మం, హైదరాబాద్ ప్రాంతాలతో పాటు మరికొన్ని చోట్ల రియల్ వ్యాపారం సాగిస్తూ, విదేశాల నుంచి వచ్చిన విరాళాలను దారి



మళ్లించి వడ్డీ వ్యాపారం సాగిస్తున్నారని, చేయని అక్రమ వ్యాపారం లేదని వారు ఆక్షేపిస్తున్నారు.ఏజెన్సీ ప్రజలను నిండా ముంచేలా మిషన్ నిర్వాహకుడు వందల కోట్ల నకిలీ నోట్లను చెలామణి చేసినట్లు ఈ ప్రాంతంలో ఆరోపణలు వినిపిస్తున్నాయి. కడుపు చేత పట్టుకొని వచ్చిన ఆయన, నేడు వందల కోట్ల అధిపతిగా మారేంత వరకు సాగిన అక్రమ వ్యవహారాలు, మనీ ల్యాండరింగ్ విషయాలతో పాటు, ట్రస్ట్ పేరిట సాగించిన అక్రమ లావాదేవీలపై విచారణ జరపాలని వారు డిమాండ్ చేస్తున్నారు.సదరు అక్రమార్కుడు బ్యాంక్‌లో అడుగుపెడితే చాలు, అదే మహాభాగ్యం అన్నట్లుగా మణుగూరులోని బ్యాంక్ మేనేజర్లు ఘనస్వాగతం పలకడం, అతగాడి బ్యాంక్ లావాదేవీల తీరుకు అద్దం పడుతోందని స్థానికులు పేర్కొంటున్నారు.

.మిషన్ అక్రమ దందాలకు అడ్డుకట్ట పడేనా.?

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని మణుగూరు కేంద్రంగా ప్రారంభమైన మిషన్ అక్రమదందాలకు ఇప్పట్లో అడ్డుకట్ట పడుతుందా అన్న అనుమానాలు స్థానికుల నుంచి వినిపిస్తున్నాయి. మణుగూరు నుంచి ఖమ్మం, భద్రాచలం, కొణిజర్ల, హైదరాబాద్ శివారు ప్రాంతాలతో పాటు, చత్తీస్‌ఘడ్ సరిహద్దు ప్రాంతాలు, గ్రామాల కు సమాజ సేవను విస్తరించినట్లు చెప్పుకుంటున్న సదరు మిషన్ నిర్వాహకులు, నిబంధనలకు నీళ్లొదిలి విద్యా వ్యాపారం సాగించడం, అనాథలను ఆదుకుంటున్నామంటూ ప్రచారం జరుపుకొంటూ కాసులు పోగేసుకుంటున్న తీరును స్థానికులు ప్రశ్నిస్తున్నారు.విదేశీ నిధులను పక్కదారి పట్టించి, ఏజెన్సీ ప్రాంతంలో వ్యాపారం సాగించడమే కాకుండా, ఫీజులను భారీ మొత్తంలో వసూలు చేస్తూ, అక్రమాలకు తెరలేపినట్లు వారు ఆరోపిస్తున్నారు. పట్టుమని పదిమందికి కూడా ఉచిత విద్యనందించిన పరిస్థితులు లేవని, రికార్డుల్లో మాత్రం వేలాదిమందికి విద్యనందిస్తున్నట్లు ప్రచారం జరుపుతూ, అనాథలకు ఆశ్రయమిచ్చినట్లు పేర్కొంటూ విదేశీయులను మార్ఫింగ్ ఫొటోలతో వంచిస్తున్నారని, వారిచ్చే నిధులతో స్వంత వ్యాపారాలు సాగిస్తున్నారని వారు విమర్శలు గుప్పిస్తున్నారు.

ఈడీ ఫోకస్ పెడితేనే..

ఎవరూ ప్రశ్నించినా, కాసులతో కట్టడి చేసే మిషన్ నిర్వాహకులపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఫోకస్ పెట్టాలని స్థానికులు కోరుతున్నారు. మణుగూరు ఏజెన్సీలోని మారుమూల ప్రాంతం నుంచి వచ్చి, రెండున్నర దశాబ్దాల కాలంలో వందల కోట్ల అధిపతిగా ఎదిగిన తీరును ఈడీ ప్రశ్నించాల్సిన అవసరం ఉందని వారు గుర్తు చేస్తున్నారు. మైనార్టీ మిషన్ పేరిట వేల కోట్ల మనీ ల్యాండరింగ్ జరిగిందన్న విమర్శలు వినిపిస్తున్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వ ఆధీనంలోని ఈడీ, సీబీఐలు దృష్టి పెట్టాలని వారు కోరుతున్నారు.ఎవరైనా సదరు మిషన్ నిర్వాహకుడి తీరును ప్రశ్నిస్తే, నోట్ల కట్టలతో నోర్లు మూయిస్తున్నట్లు విమర్శలు వస్తున్న నేపథ్యంలో స్వతంత్ర్య ప్రతిపత్తి గలిగిన ఈడీ, సీబీఐలు రంగంలోకి దిగాలని, సేవ ముసుగులో విదేశీయులను మోసం చేస్తున్న తీరును వెలుగులోకి తీసుకువచ్చి, కఠిన చర్యలు తీసుకోవాల ని వారు డిమాండ్ చేస్తున్నారు.

# హైదరాబాద్ నగరంలో మరో దారుణం

హైదరాబాద్,హైదరాబాద్ నగరంలో మరో దారుణం జరిగిం. మరో మహిళ సామూహిక అత్యాచారానికి గుయ్యింది.పనికోసం వచ్చిన ఆ మహిళ మృగాళ్ళను నమ్మి వెళ్లి అత్యాచారానికి గురయ్యింది. పొట్ట కూటి కోసం భవన పనులకు వెళ్తూ కుటుంబాన్ని పోషిస్తోంది. ఎప్పటిలాగే సోమవారం కూడా ఆ మహిళ పనికి వెళ్లింది. తిరిగి ఇంటికి వచ్చే సమయంలో అనుకోని ఆపద ఆమెను చుట్టుముట్టింది. ముగ్గురు వ్యక్తుల మాయ మాటలు చెప్పి పని ఉందని తమవెంట తీసుకుని వెళ్లారు. తీరా అక్కడికి తీసుకుని వెళ్లి సామూహిక అత్యాచారానికి ఒడిగట్టారు. హైదరాబాద్‌లోని మధురానగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఈ దారుణం చోటు చేసుకుంది. ఓ కార్మికురాలిపై ముగ్గురు కామాంధులు దారుణంగా అత్యాచారానికి పాల్పడ్డారు. బాధితురాలు ఓ భవనంలో పని చేస్తోంది. ఉదయం పనికి వెళ్లిన మహిళ సాయంత్రం భవనంలో పని ముగించుకుని ఇంటికి బయలుదేరింది. హైటెక్ సిటీ క్రాస్ రోడ్డు వద్ద బస్సు కోసం మహిళ ఎదురు చూస్తోంది. ఈ క్రమంలో ఎప్పటి నుంచో ఆమెపై కన్నేసిన ముగ్గురు కామాంధులు ఆటోలో ఆమె వద్దకు వచ్చారు. ఆమెకు మాయ మాటలు చెప్పి వాళ్లతో తీసుకెళ్లారు. ఆపై దారుణానికి పాల్పడ్డారు. తమ ఇంట్లో బట్టలు ఉతికే పని ఉందని మహిళకు చెప్పారు. దీంతో బట్టలు ఉతికితే డబ్బులు వస్తాయని ఆశ పడి వారిని నమ్మి వెళ్లింది. ముగ్గురు వ్యక్తులు ఆటోలో మహిళను మధురానగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో తాము ఉంటున్న రూంకు తీసుకువచ్చారు. ఆపై మహిళపై అతి దారుణంగా అత్యాచారానికి పాల్పడ్డాడు. కామాంధుల అఘాయిత్యంతో మహిళ గట్టిగా కేకలు వేసింది. దీంతో పక్కనే ఉన్న ఓ మహిళ అక్కడకు వచ్చి జరుగుతున్న దారుణాన్ని చూసి అవాక్కయ్యింది. అయితే మహిళ రావడాన్ని చూసిన ముగ్గురు వ్యక్తులు అక్కడి నుంచి పరారయ్యారు. ఆపై బాధితురాలు తనకు జరిగిన అన్యాయం గురించి సదరు మహిళకు చెప్పి భోరున విలపించింది. దారుణాన్ని చూసిన సదరు మహిళ మధురానగర్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసిన మధురానగర్ పోలీసులు దర్యాప్తు చేపట్టారు. బాధిత మహిళను చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. పరారైన ముగ్గురు వ్యక్తుల కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు.

# సంచలన వ్యాఖ్యలు...

హైదరాబాద్,స్వపక్షంలోనే విపక్షం అంటే ఇదేనేమో..! కాంగ్రెస్ పార్టీ అంటేనే గ్రూపుల కొట్లాటలకు కేరాఫ్ అని అందరికీ తెలిసిందే. దశాబ్దాల కాలం నుంచి ఆ పార్టీలో కుమ్ములాటలకు కొదువలేదు. దశాబ్ద కాలం తరువాత తెలంగాణ రాష్ట్రంలో రాక రాక కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది. కానీ.. నేతల మధ్య మాత్రం పొసగడం లేదు. మళ్లీ అవే తగాదాలు కనిపిస్తున్నాయి. వీటిని చూసిన వారంతా.. కాంగ్రెస్ నేతల తీరు ఈ జన్మలో మారదు అంటూ కామెంట్స్ చేస్తున్నారు.తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పటికీ ప్రస్తుతం పాత, కొత్త అన్న భేదాభిప్రాయాలు నడుస్తున్నాయి. పాత వారికంటే కొత్త వారికే ఎక్కువగా ప్రాధాన్యం ఇస్తున్నారన్న అసంతృప్తి సీనియర్లలో కనిపిస్తోంది. చాలా సందర్భాల్లో చాలా మంది నేతలు ఇదే విషయాన్ని బహిరంగంగానే చెప్పుకొచ్చారు. అందులోనూ.. రేవంత్ రెడ్డి పీసీసీ చీఫ్ అయి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి ఇంకా ఈ కామెంట్స్ ఎక్కువయ్యాయి.ఇప్పటికే పార్టీకి చెందిన సీనియర్ నేత, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ వైఖరిపై తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. ఆయన అనుచరుడు హత్యకు గురికావడం.. ఫిరాయింపుదారుల వల్లే ఆ హత్య జరిగిందనడం పార్టీలో నిప్పు రాజేసింది. ఆయన అంతటితో ఆగకుండా అధిష్టానానికి లేఖ సైతం రాశారు. దీంతో ఆ మంట ఇంకా చల్లారనేలేదు. ఇక ఇప్పుడు మరో ఎమ్మెల్సీ రూపంలో కాంగ్రెస్ పార్టీ తలనొప్పిని ఎదుర్కొంటోంది.కాంగ్రెస్ పార్టీ నుంచి గెలిచిన ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న అలియాస్ చింతపండు నవీన్ ఇప్పుడు కాంగ్రెస్ పార్టీలో కొరకరాని కొయ్యలా తయారయ్యారు. కొంత కాలంగా బీసీలకు రాజ్యాధికారం కావాలంటూ ఆయన నినదిస్తున్నారు. అదే సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీస్తున్నారు. బీసీ గర్జన పేరిట సభలు నిర్వహిస్తున్న ఆయన సీఎం రేవంత్, సొంత పార్టీ నేతలను టార్గెట్ చేస్తున్నారు. ఇటీవల మిర్యాలగూడలో నిర్వహించిన బీసీ గర్జనలో ఆయన మరోసారి గర్జించారు. ఈ సభలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని టార్గెట్ చేస్తూ మాట్లాడారు. ‘ఎవడి సొమ్ము ఎవడు తింటున్నాడు. పంది కొక్కుల్లాగా ప్రాజెక్టుల పేరు మీద పైసలు దోచుకుంటున్నది మీరు కాదా.పొంగులేటికి ఇన్ని ఆస్తులు ఎక్కడి నుంచి వచ్చినయ్. కాంట్రాక్టుల పేరిట దోచుకుంటున్నది మీరు కాదా. ఎవనయ్య సొమ్ము అని ప్రజల తలకాయలు తాకట్టు పెట్టి 7 లక్షల కోట్ల అప్పులు చేశారు. ఎవడు కట్టాలే ఈ పైసలు. ఎవడు కట్టాలే ఈ అప్పులు . మీ ఆస్తుల మ్మి కట్టర్రి’ అంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. అంతేకాకుండా తెలంగాణ ఆఖరి అగ్రవర్ణాల సీఎం రేవంత్ రెడ్డేనని చెప్పుకొచ్చారు.ఇదిలా ఉంటే.. గతంలో ఇదే పొంగులేటిని తీన్మార్ మల్లన్న పొగుడుతూ మాట్లాడిన వీడియోలు సైతం ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. పొంగులేటికి వ్యతిరేకంగా ఎవరు మాట్లాడినా సహించబోనని ఆయన అందులో మాట్లాడిన వ్యాఖ్యలు ఉన్నాయి. పొంగులేటి అరుదైన నాయకులలో ఒకరని, ఆయనను తాను ఎక్కువగా అభిమానిస్తానని మాట్లాడారు. అయితే.. తాజాగా మిర్యాలగూడలో పొంగులేటిపై సంచలన వ్యాఖ్యలు చేయడం ఇప్పుడు చర్చ జరుగుతోంది. మరోవైపు.. మల్లన్న వ్యాఖ్యలను కాంగ్రెస్ రాష్ట్ర పార్టీ కూడా జీర్ణంచుకోలేకపోతోంది. మరి.. ఆయన వ్యాఖ్యలను అలాగే లైట్‌గా తీసుకుంటారా..? ఏమైనా చర్యలు ఉంటాయా..? అన్నది ఆసక్తికరంగా మారింది.

# జై తెలుగుదేశం నినాదం.. కమలదళానికి బలం...!



అమరావతి,ఆంధ్రప్రదేశ్ లో బీజేపీకి సొంత బలం లేదు. ఆ విషయం ఇప్పటికే ఎన్నోసార్లు సందేహాలకు అతీతంగా రుజువైంది. ఆ పార్టీ తెలుగుదేశం పార్టీతో కలిసి ఉన్నప్పుడు మాత్రమే ఎమ్మెల్యేలను, ఎంపీలను గెలిపించుకోగలిగింది. జాతీయ పార్టీగా తన బలానికి మించిన సీట్లను కూడా బేరమాడి సాధించుకోగలిగింది. అలా పొత్తు లేకుండా ఎన్నికలకు వెళ్లిన ప్రతి సారీ ఆ పార్టీ స్కోర్ బిగ్ జీరోయే. అందుకే ఇప్పుడు బీజేపీ రాష్ట్రంలో తెలుగుదేశం బలమే తన బలం అనుకుని సర్దుకు పోతున్నట్లు కనిపిస్తోంది. అలవికాని చోట అధికులమనరాదన్న సూక్తిని అక్షరాలా పాటిస్తున్నట్లు కనిపిస్తోంది. తిరుమల తిరుపతి దేవస్థానం పాలక వర్గంలో రాష్ట్రం నుంచి బీజేపీ కోటా కింద ఒకే ఒక్కరినే నియమించినా బీజేపీ నుంచి ఎటువంటి అభ్యంతరాలు వ్యక్తం కాలేదు. సరికదా అదే మహాప్రసాదం అన్నట్లుగా ఆనందంతో తబ్బిబ్బు అవుతోంది. అసలు రాష్ట్రంలో బీజేపీ స్టేక్ కోరుకోవడం లేదు. తెలుగుదేశం మిత్రపక్షంగా సంసారపక్షంగా సర్దుకు పోవడమే మేలని భావిస్తోంది. దక్షిణాదిలో బలపడాలన్న తన ఆకాంక్ష నెరవేరాలంటే, కేంద్రంలో మోడీ సర్కార్ సజావుగా సాగాలంటే.. ఏపీలో వేలు పెట్టకపోవడమే మేలన్న నిర్ణయానికి వచ్చేసింది. అయితే బీజేపీ ఈ నిర్ణయానికి రావడానికి వెనుక పదేళ్ల కథ, వ్యథ ఉన్నది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన తరువాత 2014లో జరిగిన ఎన్నికలలో రాష్ట్రంలో తెలుగుదేశం అధికారంలోకి వచ్చింది. ఆ ఎన్నికలలో తెలుగుదేశం, బీజేపీ కలిసి పోటీ చేయగా, బయట నుంచి జనసేన మద్దతు ఇచ్చింది. ఆ ఎన్నికలలో తెలుగుదేశం, బీజేపీ కూటమి విజయం సాధించి సంకీర్ణ ప్రభుత్వం ఏర్పాటు చేశాయి. అలాగే కేంద్రంలో కూడా బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే సర్కార్ లో తెలుగుదేశం చేరింది. అయితే విభజిత ఆంధ్రప్రదేశ్ ను బీజేపీ తన రాజకీయ ప్రయోగశాలగా మార్చుకుంది. ఒక వైపు రాష్ట్ర ప్రభుత్వంలో భాగంగా ఉండి కూడా విపక్ష పార్టీతో చేతులు కలిపింది. రాష్ట్ర విభజనతో తీవ్రంగా నష్టపోయిన రాష్ట్రానికి అన్ని విధాలుగా చేయూత నివ్వాల్సిన కేంద్రం స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం రాష్ట్రాన్ని దగా చేసింది. విభజన హామీలు నెరవేర్చడం అటుంచి.. రాష్ట్ర ప్రగతికి అడుగడుగునా అడ్డుపడుతూ వచ్చింది. అప్పటి ప్రతిపక్ష వైసీపీకి అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తూ.. 2019 ఎన్నికలలో ఆ పార్టీ అధికారంలోకి రావడానికి తన వంతు దోహదం చేసింది. మోడీ సర్కార్ పేరుకే ఎన్డీయే ప్రభుత్వమైనా.. మిత్రపక్షాలను ఏనాడూ లెక్క చేసిన పాపాన పోలేదు. అన్నిటికీ మించి తన చిరకాల మిత్రుడైన తెలుగుదేశం పార్టీ పట్ల ఒక విధమైన కక్ష సాధింపు ధోరణితో వ్యవహరించింది. చిరకాల మిత్రుడని ఎందుకు అనాల్సి వచ్చిందంటే.. వాజ్ పేయి హయాంలో తెలుగుదేశం బీజేపీకి అత్యంత విశ్వాస పాత్రమైన మిత్రపక్షం. ఆ పార్టీ అధినేత, అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అత్యంత విశ్వాసపాత్రుడైన మిత్రుడు. వాజ్ పేయి హయాంలో తెలుగుదేశం, బీజేపీల మధ్య పరస్పర గౌరవం, విశ్వాసం మెండుగా ఉండేవి. మిత్ర ధర్మం పాటించే విషయంలో రెండు పార్టీలూ ఒకదానితో ఒకటి పోటీ పడేవి. అయితే అది వాజ్ పేయి హయాం. మోడీ హయాం వచ్చే సరికి ఆ పరిస్థితి పూర్తిగా మారిపోయింది. మోడీ హయాంలో మిత్రపక్షాలను గౌరవం ఇవ్వడం అటుంచి ఏ మాత్రం అవకాశం చిక్కినా వాటిని కబలించడానికి లేదా బలహీన పరచ డానికి వెనుకాడని పరిస్థితి నెలకొంది. మరీ ముఖ్యంగా ఒక్క శాతం ఓటు బ్యాంకు కూడా లేని ఆంధ్రప్రదేశ్ లో బలమైన ప్రభుత్వం, దార్శనికత, ప్రజాభిమానం మెండుగా ఉన్న చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉండటం బీజేపీకి రుచించలేదు. అందుకే ఎన్డీయే కూటమి నుంచి తెలుగుదేశం బయటకు వెళ్లే వరకూ నానా రకాలుగా ఇబ్బందులు పెట్టింది. విభజన హామీల మాట అటుంచి రాష్ట్రానికి న్యాయంగా రావలసిన నిధులను కూడా విడుదల చేయకుండా వేధించింది. సరే చివరికి తెలుగుదేశం ఎన్డీయే కూటమి నుంచి బయటకు వచ్చేసింది. సరే 2019 ఎన్నికలలో రాష్ట్రంలో ఒంటరిగా పోటీ చేసిన బీజేపీ నోటాతో పోటీ పడి ఓట్లు తెచ్చుకుంది. అయినా కేంద్రంలో అధికారాన్ని అడ్డుపెట్టుకుని, రాష్ట్రంలో చక్రం తిప్పేందుకు బీజేపీ ఢిల్లీ పెద్దలు రాష్ట్ర నేతలు పావులు కదిపింది. ఆ ఎన్నికలలో తెలుగుదేశం కూడా పరాజయం పాలై విపక్షానికి పరిమితమైంది. ఆర్థిక కేసులలో నిండా మునిగి ఉన్న వైసీపీ అధినేత జగన్ పార్టీ వైసీపీ విజయం సాధించి అధికార పగ్గాలు అందుకుంది. దీంతో బీజేపీ జగన్ ను గుప్పిట ఉంచుకుని తెలుగుదేశం పార్టీని బలహీన పరచడమే ధ్యేయంగా పావులు కదిపింది. అందులో భాగంగానే, బీజేపీ జాతీయ నాయకత్వం ఓ వంక ముఖ్యమంత్రి జగన్ రెడ్డిని కేసుల నుంచి రక్షిస్తూ మరో వంక వైసీపీ సర్కార్ బుజం మీద తుపాకీ పెట్టి టీడీపీని బలహీనం చేసే కుట్రలు చేసింది. లేదా ఆ కుట్రలకు వత్తాసు పలికింది. అయితే 2024 ఎన్నికల నాటికి బీజేపీకి వాస్తవం బోధపడింది. వైసీపీ అరాచక అస్తవ్యస్థ పాలన పట్ల ప్రజాగ్రహాన్ని గ్రహించి తెలుగుదేశంతో జట్టు కట్టింది. ఎన్నికలలో తెలుగుదేశం కూటమి ఘన విజయం సాధించింది. చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ప్రజలు ఏకపక్షంగా తెలుగుదేశం కూటమికి పట్టం గట్టారు. దీంతో తత్వం బోధపడిన బీజేపీ రాష్ట్రంలో సొంతంగా బలోపేతం అన్న అంశాన్ని పక్కన పెట్టేసి, తెలుగుదేశం మద్దతుతో కేంద్రంలో అధికారాన్ని పదిలపరుచుకుంటే చాలన్నట్లు వ్యవహరిస్తున్నది.

# చెట్టును ఢీకొన్న విద్యార్థులతో వెళుతున్న ఆటో

సిద్దిపేట, విద్యార్థులను పాఠశాలలకు తరలించే ఆటో అదుపుతప్పి చెట్టుకు ఢీకొన్న ఘటనలో 13 మంది విద్యార్థులకు తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటన సిద్దిపేట జిల్లా దుబ్బాక పట్టణ శివారులో చోటు చేసుకుంది. దుబ్బాక పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కమ్మర్ పల్లి గ్రామానికి చెందిన 13 మంది విద్యార్థులు దుబ్బాక పట్టణంలోని రెండు ప్రైవేటు పాఠశాలలో చదువుకుంటున్నారు. ఈ క్రమంలో కమ్మర్ పల్లి నుంచి 13 మంది విద్యార్థులతో బయలుదేరిన ఆటో పట్టణ శివారు చికోడు వద్ద అదుపు తప్పి చెట్టుకు ఢీ కొట్టింది. ఈ ఘటనలో బాబు, సుదర్శన్, రోహిత్, యశ్వంత్‌తో పాటు మరో ముగ్గురికి తీవ్ర గాయాలైనాయి. మరో ఆరుగురికి స్వల్ప గాయాలయ్యాయి. తీవ్ర గాయాలైన ఏడుగురిని సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. స్వల్ప గాయాలతో బాధపడుతున్న 6 మంది విద్యార్థులను దుబ్బాకలోని ప్రాంతీయ ఆసుపత్రికి తరలించారు. ఆటో డ్రైవర్ అజాగ్రత్త వల్లే ప్రమాదం చోటు చేసుకుందని విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చేపట్టారు. ఆయా పాఠశాలల యాజమాన్యం విద్యార్థుల తల్లిదండ్రులకు నచ్చజెప్పి శాంతింప చేశారు.

# జార్ఖండ్ లో కూటమి పార్టీలు ఆరిపోయిన టపాసులు



రాంచీ: జార్ఖండ్ లో అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో జార?ండ్ ముక్తి మోర్చా(జేఎంఎం) నేతృత్వంలోని హేమంత్ సోరెన్ ప్రభుత్వంపై రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ తీవ్ర విమర్శలు చేశారు. జేఎంఎం నేతృత్వంలోని పార్టీలు ఆరిపోయిన టపాసులని, బీజేపీ.. రాష్ట్రాన్ని అభివృద్ధి శిఖరాలకు తీసుకెళ్లే శక్తివంతమైన రాకెట్ అని అభివర్ణించారు. ఆయన రాష్ట్ర రాజధాని రాంచీలోని హతియాలో మంగళవారం జరిగిన ఎన్నికల ర్యాలీలో పాల్గొని ప్రసంగించారు."రాష్ట్రంలో ఎవరు ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తారో స్పష్టంగా తెలుస్తోంది. దీపావళి పండుగ ఇప్పుడే ముగిసిపోయింది. జేఎంఎం, కాంగ్రెస్, ఆర్జేడీ పార్టీలు ఇప్పుడు దీపావళి క్రాకర్స్‌తో కలిసిపోయాయి. కానీ, బీజేపీ మాత్రమే జార?ండ్‌ను కొత్త శిఖరాలకు తీసుకెళ్లే శక్తిమంతమైన రాకెట్. జేఎంఎం ఆదివాసీల రక్తాన్ని పీల్చుకుంది. వారి ప్రయోజనాలకు విరుద్ధంగా పనిచేస్తోంది. జార?ండ్‌కు చొరబాటుదారులు ఎందుకు వస్తున్నారని నేను హేమంత్ సోరెన్‌ను అడుగుతున్నా. రాష్ట్రంలోని గిరిజన జనాభా 28 శాతానికి ఎందుకు తగ్గిపోయింది?. బీజేపీకి రెండు పర్యాయాలు అవకాశం ఇవ్వండి. అభివృద్ధి చెందిన రాష్ట్రాల వరుసలో జార?ండ్ నిలబెడతాం. మేం జార?ండ్‌లో ప్రభుత్వాన్ని మార్చడమే కాకుండా వ్యవస్థను కూడా మారుస్తాం"అని అన్నారు.మరోవైపు.. సోమవారం జార?ండ్‌లోని గర్వాలో ఎన్నికల ర్యాలీలో ప్రధాని నరేంద్ర మోదీ ప్రసంగిస్తూ.. జేఎంఎం కూటమిపై తీవ్ర విమర్శలు గుప్పించారు. బంగ్లాదేశ్ చొరబాటుదారులకు మద్దతుగా ఉన్నందుకు జేఎంఎం నేతృత్వంలోని కూటమిని 'చొరబాటుదారుల కూటమి'గా అభివర్ణించారు. "జార?ండ్‌లో బుజ్జగింపు రాజకీయాలు పతాక స్థాయికి చేరుకున్నాయి. జేఎంఎం నేతృత్వంలోని సంకీర్ణ ప్రభుత్వం బంగ్లాదేశ్ చొరబాటుదారులకు మద్దతు ఇవ్వడంలో బిజీగా ఉంది. ఇది ఇలాగే కొనసాగితే రాష్ట్రంలో గిరిజనుల సంఖ్య తగ్గిపోతుంది. ఇది గిరిజన సమాజానికి, దేశానికి పెనుముప్పు. ఈ సంకీర్ణ కూటమి.. చొరబాటుదారుల కూటమి" అని మోదీ అన్నారు. ఇక.. జార?ండ్ అసెంబ్లీ ఎన్నికలు నవంబర్ 13, 20 తేదీల్లో రెండు దశల్లో జరగనున్నాయి. ఫలితాలు నవంబర్ 23న వెల్లడికానున్నాయి.

# బీఆర్ఎస్ కోసం ట్రబుల్ షూటర్స్ పాదయాత్ర..!?



హైదరాబాద్,తెలంగాణ ప్రత్యేక రాష్ట్రాన్ని సాకారం చేసిన పార్టీ బీఆర్ఎస్. అందుకే ఆ పార్టీని పదేళ్లపాటు అధికారంలో కూర్చోబెట్టారు ప్రజలు. తాజా ఎన్నికల్లో బీఆర్ఎస్ ను ఓడించి కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో ప్రతిపక్ష హోదా దక్కించుకున్న బీఆర్ఎస్.. ఆ తర్వాత ఐదు నెలల వ్యవధిలో జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో మాత్రం ఒక్క సీటు కూడా గెలుచుకోలేకపోయింది. దీంతో పార్టీ తీవ్ర నిరాశలో మునిగిపోయింది. ఓ వైపు రేవంత్ రెడ్డి దూకుడు.. మరోవైపు పార్టీ నేతల్లో నిరుత్సాహం ఏర్పడడంతో బీఆర్ఎస్ మనుగడపై అనేక అనుమానాలు తలెత్తాయి.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మొదట్లో తీవ్ర దూకుడు ప్రదర్శించారు. బీఆర్ఎస్ ను ఖాళీ చేయించేందుకు రేవంత్ ప్రయత్నిస్తున్నారని అందరికీ అర్థమైంది. అలాగే పలువురు బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు కూడా పార్టీని వదిలేసి కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. రేవంత్ దూకుడు చూసిన వాళ్లంతా ఇక బీఆర్ఎస్ మనుగడ కష్టమే అనుకున్నారు. అయితే ఆ తర్వాత కాలం గడిచేకొద్దీ రేవంత్ దూకుడు తగ్గింది. అదే సమయంలో హైడ్రా, మూసీ, రుణమాఫీ లాంటి అంశాలు కాంగ్రెస్ పార్టీపై వ్యతిరేకతకు కారణమయ్యాయి. సరిగ్గా ఇదే అంశాలను క్యాష్ చేసుకోవడంలో బీఆర్ఎస్ సక్సెస్ అయింది.తెలంగాణలో రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చి పది నెలలవుతోంది. ఎవరి పాలననైనా అంచనా వేసేందుకు ఈ సమయం చాలా తక్కువ. రేవంత్ రెడ్డికి కూడా ఏడాది పాటు సమయం ఇచ్చి తర్వాత పాలనా వైఫల్యాలపై ఉద్యమించాలని గతంలోనే బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ప్రకటించారు. అయితే ఈలోపే రేవంత్ రెడ్డి సర్కార్ తీసుకున్న కొన్ని నిర్ణయాలు బెడిసికొట్టడంతో బీఆర్ఎస్ కు ఆయుధం చిక్కినట్లయింది. వాటిని అస్త్రాలుగా మార్చుకున్న బీఆర్ఎస్ నేతలు పార్టీ బలోపేతానికి తీవ్రంగా కృషి చేస్తున్నారు. రేవంత్ వైఫల్యాలను ఎండగడుతూ ఎక్కడికక్కడ ప్రజల్లోకి వెళ్లేందుకు ప్రయత్నిస్తున్నారు.ఇప్పుడు రేవంత్ వైఫల్యాలపై మరింత స్పీడ్ పెంచాలనుకుంటున్నారు బీఆర్ఎస్ అగ్ర నేతలు కేటీఆర్, హరీశ్ రావు. వీళ్లిద్దరూ త్వరలోనే పాదయాత్రకు శ్రీకారం చుడతారనే టాక్ నడుస్తోంది. దక్షిణ తెలంగాణలో హరీశ్ రావు, ఉత్తర తెలంగాణలో కేటీఆర్ పాదయాత్ర చేసేందుకు యాక్షన్ ప్లాన్ రెడీ అవుతోందని పార్టీ వర్గాల సమాచారం. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టడంతో పాటు పార్టీ బలోపేతానికి దోహదపడేలా ఈ యాత్రను రూపకల్పన చేస్తున్నట్టు తెలుస్తోంది. కేడర్ లో ఉత్తేజాన్ని నింపడం ద్వారా త్వరలో జరగబోయే జమిలి ఎన్నికల్లో విజయం సాధించాలనే ఆలోచనలో ఇలా పాదయాత్రలకు ప్లానే చేసినట్లు సమాచారం.

# ఐదేళ్ల విధ్వంసం నుంచి గట్టెక్కే ప్రయత్నం



అమరావతి, విభజనతో నష్టపోయిన ఆంధ్రప్రదేశ్ ..ఒక ఎత్తయితే, గత ఐదేళ్ల జగన్ పాలనలో నష్టపోయింది కూడా అంతకు మించి అన్నట్లుగా ఉంది. ఒక్కో వ్యవస్థను పట్టాలకు ఎక్కించే ప్రయత్నాల్లో కూటమి ప్రభుత్వం ఉంది. తెలుగుదేశం కూటిమి ప్రభుత్వం ఆ దిశగా ప్రణాళికలు రూపొందించి చర్యలు చేపట్టింది. సున్నాతో పరిపాలన ప్రారంభించి కూడా సన్‌రైజ్ ఆంధ్రప్రదేశ్ పేరుతో భాగస్వామ్య సదస్సుల్లో లక్షల కోట్ల విలువైన ఒప్పందాలతో ఐదేళ్ల క్రితంవరకు ఆంధ్రప్రదేశ్ ఒక వెలుగు వెలిగింది. పారిశ్రామికాభివృద్ధిలో రాష్ట్రం తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో దేశంలో మూడో స్థానంలో ఉండగా, ఐదేళ్ల జగన్ పాలనలో అట్టడుగుకు దిగజారింది. జగన్ దావోస్ పర్యటన కూడా వినోదాలకే తప్ప రాష్ట్రావృద్ధికి దోహదపడలేదు. పెట్టుబడులు రాబట్టేందుకు చేసింది శూన్యం. దావోస్ టూర్ ఖర్చులకు సరిపడా ఇన్వెస్ట్‌మెంట్స్ కూడా తేని ముఖ్యమంత్రిగా జగన్‌దే రికార్డు. గత ఐదేళ్లలో విశాఖ-చెన్నై పారిశ్రామిక కారిడార్‌కు వచ్చిన పెట్టుబడులెన్ని, నెలకొల్పిన పరిశ్రమలెన్ని, కల్పించిన ఉద్యోగాలెన్ని? వైఎస్సార్ జగనన్న మెగా ఇండస్ట్రియల్ హబ్ ఏమైంది? స్కీమ్‌లకు తన పేరు, తండ్రి పేరు పెట్టుకోడంలో ఉన్న శ్రద్ధ, తపన, వాటిని ఫలవంతం చేయడంలో లేకపోవడం కారణంగా ఎపి ఆర్థిక స్థితి అంతకంతకూ దిగజారింది. బడుగు బలహీన వర్గాల పారిశ్రామికవేత్తలను ఎదగనీయకుండా పాలనసాగింది. స్వయం ఉపాధిని పూర్తిగా అటకెక్కించారు. టిడిపి హయాంలో ఇచ్చిన రుణాల బలవంతపు వసూళ్లపైనే జగన్ ప్రభుత్వం దృష్టి సారించింది. చంద్రబాబు హయాంలో పారిశ్రామిక, సేవా రంగాలు జెట్ స్పీడ్‌తో పరుగులు తీస్తే, జగన్ రెడ్డి వచ్చాక తిరోగమన దిశగా సాగాయని ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. టిడిపి హయాంలో ఎకనామిక్ గ్రోత్ ఇంజిన్లను గుర్తించి వాటిపైనే పూర్తిగా దృష్టిపెట్టి జిఎస్‌డిపి పెంపునకు కృషి చేసింది. దానివల్లే వరుసగా నాలుగేళు డబుల్ డిజిట్ గ్రోత్ సాధ్యమైంది. కానీ జగన్ పాలనలో ఆయా గ్రోత్ ఇంజన్లన్నీ రివర్స్ చేసి, నెగటివ్ ట్రెండ్ తెచ్చారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, ముస్లిం మైనార్టీల జీవన ప్రమాణాలు పూర్తిగా దిగజారాయి. మైనస్ గ్రోత్, నిరుద్యోగం, ద్రవ్యోల్బణం, సున్నా పెట్టుబడులతో బడుగుల సంక్షేమం సంక్షోభంలో చిక్కుకుంది. జగన్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల ఆకర్షణలో రాష్ట్రం 13వ స్థానానికి పడిపోయింది. గత ఐదేళ్ల కాలంలో రాష్ట్రంలో శాంతిభద్రతలు క్షీణించి భయానక వాతావరణం నెలకొనడం, ప్రతి పనిలో నీకది నాకిది అనే ఫార్ములాకు భయపడి పారిశ్రామికవేత్తలు పారిపోయారని పయ్యావుల అన్నారు. దేశంలోనే అతిపెద్ద ఎఫ్‌డిఐ రూ.13,500 కోట్ల పెట్టుబడితో 18వేల మందికి ఉద్యోగాల కల్పనతో అనంతపురంలో కియా కార్ల తయారీ పరిశ్రమను తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో నెలకొల్పితే వైసీపీ ఎంపీ, మంత్రుల బెదిరింపుల కారణంగా కియా అగ్జిలరీ యూనిట్లు ఇతర రాష్ట్రాలకు తరలిపోయాయన్నారు. కర్నూలులో సోలార్, విండ్ పవర్ ప్లాంట్లను తెలుగుదేశం ప్రభుత్వం పెద్ద ఎత్తున ప్రోత్సహిస్తే వాళ్ళను వైసీపీ నాయకులు తుపాకులతో బెదిరించి సోలార్ ప్యానళ్లను ధ్వంసం చేశారు. అమరావతిలో 139 సంస్థలకు భూములు కేటాయిస్తే రాజధాని పనులు ఆపేసి ఆయా సంస్థలు రాకుండా అడ్డుకొన్నారు. రాజకీయ కక్షసాధింపు చర్యలతో పరిశ్రమలు రాష్ట్రం నుండి వెళ్లి పోగా, కొత్తగా రాష్ట్రానికి పారిశ్రామికవేత్తలు రావాలంటేనే వణికి పోయాన్నారు. అందుకే మళ్లీ అందరిలో నమ్మకం కలిగించి ముందుకు సాగుతున్నామని మంత్రి కేశవ్ అన్నారు. వైసిపి పాలనలో ఒక్క సమ్మిట్ నిర్వహించకపోగా టిడిపి ప్రభుత్వం తెచ్చిన పెట్టుబడులను వెళ్లగొట్టి 32 లక్షల మంది యువతకు ఉద్యోగాలు రాకుండా చేసిన ఘనత జగన్ రెడ్డిదన్నారు. ఆంధ్రప్రదేశ్ వివిధ రంగాల్లో పెట్టుబడులు ఆకర్షించేందుకు పాలనలో చూపిన సమర్థత, నిరంతర శ్రమ, సరళీకృత విధానాలు, పలు సంస్కరణలు సులభతర వాణిజ్యంలో ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకోవడానికి దోహదపడ్డాయి. రాష్ట్రంలో వనరులు, పరిశ్రమల ఏర్పాటులో కల్పించే సౌలభ్యాలను, ప్రోత్సాహకాలను, నాయకుడి చిత్తశుద్ధి, సమర్థతలను బట్టి పారిశ్రామికవేత్తలు పరిశ్రమల ఏర్పాటుకు సుముఖత చూపిస్తారు. పెట్టుబడుల సాధనకు ఇప్పుడు కూటమి ప్రభుత్వంలో అన్ని విధాలా కృషి జరిగింది. ఎవరు ఏమన్నా రాష్ట్రం సమగ్రాభివృద్ధి చెందాలంటే బయటి నుంచి పెట్టుబడులు రావాలి. రాష్ట్రంలో పెట్టుబడులకు అనుకూల వాతావరణం ఉందని పెట్టుబడిదారులు భావించాలి. అందుకే కూటమి నేత చంద్రబాబునాయుడు అలుపెరగకుండా పనిచేస్తున్నారని, మళ్లీ విశ్వాసం కల్పించేలా పెట్టుబడులను ఆకర్శించడం జరుగుతోందని ఆర్థికమంత్రి అన్నారు.

# జమిలి ఆశల పల్లకీలో వైసీపీ నేతలు..!!



అమరావతి,దేశవ్యాప్తంగా జమిలి ఎన్నికలపై తీవ్రంగా చర్చ జరుగుతోంది. అలాంటప్పుడు రాష్ట్రాల్లో కూడా ఆ మేరకు చర్చలు నడవడం కామనే. ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ లో కూడా అదే జరుగుతోంది. ముఖ్యంగా ఎన్డీయే కూటమి అధికారంలో ఉన్న ఆంధ్రప్రదేశ్ లో జమిలి ఎన్నికలపై ఎక్కువగా చర్చించుకోవాల్సింది కూటమి పార్టీల నేతలే. ఎందుకంటే కేంద్రంలో ఈ కూటమే జమిలి ఎన్నికలకు వెళ్లేందుకు సిద్ధమవుతోంది. ఇలాంటప్పుడు సాధ్యాసాధ్యాలను పరిశీలించుకుని ఏం చేయాలి.. ఎలా చేయాలి.. అనే దానిపై కూటమి పార్టీలు చర్చించుకోవాలి. కానీ ఇందుకు విరుద్ధంగా ఇక్కడ మాత్రం ప్రతిపక్ష హూదా కూడా లేని వైసీపీ జమిలి ఎన్నికలపై తెగ హడావుడి చేసేస్తోంది.ఆంధ్రప్రదేశ్ లో ఈ ఏడాది మేలోనే ఎన్నికలు జరిగాయి. సార్వత్రిక ఎన్నికలతో పాటే ఇక్కడ అసెంబ్లీకి కూడా ఎన్నికలు జరిగాయి. అంటే జమిలి ఎన్నికలన్నమాట. ఈ ఎన్నికల్లో ఎన్డీయే కూటమి ఘన విజయం సాధించింది. ఐదేళ్లపాటు అధికారంలో ఉన్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ దారుణంగా ఓడిపోయింది. అప్పటి నుంచి మళ్లీ అధికారంలోకి వెంటనే వచ్చేయాలనే పట్టుదలతో ఉంది వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ. ఏపీలో చంద్రబాబు ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఐదు నెలలు కూడా పూర్తి కాలేదు. అప్పుడే ఆయన ప్రభుత్వం విఫలమైపోయిందని.. రాష్ట్రపతి పాలన పెట్టాలని.. ఆయన రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తున్నారు వైసీపీ నేతలు.మరోవైపు మోదీ ప్రభుత్వం జమిలి ఎన్నికలకు సిద్ధమవుతోందనే ప్రచారం జోరుగా సాగుతుండడంతో పార్టీ కేడర్ అంతా ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని వైసీపీ అధినేత జగన్ పిలుపునిచ్చారు. 2027లోనే ఎన్నికలు జరుగుతాయని.. అందుకోసం కార్యకర్తలంతా ఇప్పటి నుంచి పని చేయాలని సూచించారు. పార్టీ కోసం బాగా పని చేసిన వాళ్లను గుర్తించి అధికారంలోకి రాగానే వారికి ప్రమోషన్లు కూడా ఇస్తామని హామీ ఇచ్చారు జగన్. మరోవైపు వైసీపీ నేతలంతా కూడా జమిలి ఎన్నికలపైనే పూర్తిగా ఆశలు పెట్టుకున్నట్టు కనిపిస్తోంది. ఎక్కడికెళ్లినా వాళ్లు ఎన్నికల గురించే మాట్లాడుతున్నారు.తిరుపతి జిల్లా అధ్యక్షుడిగా భూమన కరుణాకర్ రెడ్డి ప్రమాణస్వీకారోత్సవం ఘనంగా నిర్వహించింది వైసీపీ. ఈ సందర్భంగా పలువురు వైసీపీ కీలక నేతలు ఇందులో మాట్లాడారు. అందరి నోటా ఒకటే మాట.. జమిలి ఎన్నికలు రాబోతున్నాయ్.. మనం సిద్ధంగా ఉండాలి.. కూటమిని ఓడించాలి.. మనం అధికారంలోకి రావాలి.. అని..!! రాజకీయ పార్టీలకు ఎన్నికలు ల్యాండ్ మార్క్ లాంటివి. వాటిలో గెలిస్తే అధికారం వస్తుంది. అయితే కేవలం అధికారం కోసమే ఎన్నికలు రావాలని కోరుకోవడం మాత్రం పార్టీల బలహీనతలను తెలియజేస్తుంది. ఎన్నికలు జరిగిన ఐదు నెలలు కూడా కాకుండానే అప్పుడే ఎన్నికలు రావాలనుకోవడం.. వాటిలో నెగ్గాలనుకోవడం వైసీపీ నేతల ఆశలపల్లకీని తెలియజేస్తోంది.

# అన్నీ పార్టీలకు మేఘా విరాళాలు ఇలా...




హైదరాబాద్,బీఆర్ఎస్, బీజేపీ, కాంగ్రెస్.. పార్టీ ఏదైతే ఏంది? అన్ని పార్టీలతో మేఘా కంపెనీ దోస్తీ చేస్తున్నది. అధికారంలో ఏ పార్టీ ఉంటే ఆ పార్టీకి దగ్గరవుతున్నది. తెలంగాణలో పదేండ్ల పాటు అధికారంలో ఉన్న బీఆర్ఎస్? పార్టీతో సన్నిహితంగా మెదిలి కాళేశ్వరం, పాలమూరు- రంగారెడ్డి, మిషన్ ?భగీరథ లాంటి మేజర్? ప్రాజెక్టులు దక్కించుకున్న ఆ కంపెనీ.. ఇప్పుడు అధికారంలో ఉన్న కాంగ్రెస్?కూ చేరువవుతున్నది. ఈ క్రమంలోనే రూ.1126.23 కోట్ల విలువైన నారాయణపేట-కొడంగల్ సెకండ్ ప్యాకేజీ -పనులను దక్కించుకుంది.2014 నుంచి 2024 వరకు పదేండ్ల కాలంలో తనకు భారీ ప్రాజెక్టులు కట్టబెట్టిన బీఆర్ఎస్?, బీజేపీకి మేఘా కంపెనీ ఎలక్టోరల్? బాండ్స్? రూపంలో భారీగానే చదివించుకుంది. ఫ్యూచర్? గేమింగ్?అండ్? హెూటల్ సర్వీసెస్? తర్వాత అత్యధిక విలువగల ఎన్నికల బాండ్లు కొన్నది మేఘా ఇంజినీరింగ్?కంపెనీయే కావడం గమనార్హం. మేఘా మొత్తం రూ.966 కోట్ల విలువైన ఎలక్టోరల్? బాండ్లు కొంటే ఇందులో బీజేపీకి 60 శాతం మేర రూ.584 కోట్ల చందాలిచ్చింది. ఆ తర్వాత అత్యధికంగా బీఆర్?ఎస్? పార్టీకి రూ.195 కోట్ల విరాళాలు అందజేసింది. మరే ఇతర ప్రాంతీయ పార్టీకి కూడా ఒక సంస్థ నుంచి ఇంత పెద్దమొత్తంలో ఎన్నికల విరాళం దక్కలేదు. అటు తమిళనాడులోనూ అక్కడి రూలింగ్?పార్టీ డీఎంకేకు రూ.85 కోట్లు, ఏపీలో అప్పటి రూలింగ్?పార్టీ వైఎస్సార్?కాంగ్రెస్?కు రూ.37 కోట్లు ఇచ్చిన మేఘా యాజమాన్యం.. జాతీయ స్థాయిలో కాంగ్రెస్?కు రూ.18 కోట్లు ఇచ్చింది. లక్షల కోట్ల విలువైన కాంట్రాక్టులు ఇచ్చినందుకు ప్రతిఫలంగానే నాడు రూలింగ్?పార్టీలకు మేఘా కంపెనీ భారీగా విరాళాలిచ్చిందనే విమర్శలు వచ్చాయి. కాగా, నిరుడు డిసెంబర్?లో రాష్ట్రంలో కాంగ్రెస్? అధికారంలోకి రావడంతో మరోసారి కొత్త ప్రాజెక్టులు దక్కించుకోవడంపై మేఘా ఫోకస్? పెట్టింది. సర్కారుకు దగ్గరయ్యేందుకు ప్రయత్నాలు చేస్తున్నది. మొన్నటి వరదల సమయంలో రూ. 5 కోట్ల సాయం ప్రకటించిన మేఘా సంస్థ.. తాజాగా స్కిల్? యూనివర్సిటీలో భవనాల నిర్మాణానికి సీఎస్?ఆర్ కింద రూ. 200 కోట్ల భారీ మొత్తం కేటాయించింది. కొడంగల్-నారాయణపేట స్కీంకు రూ.2,260.85 కోట్లతో సెప్టెంబర్ 14న టెండర్లు ఖరారు కాగా, 1,134.62 కోట్లతో మొదటి ప్యాకేజీ పనులను రాఘవ కన్స్ట్రక్షన్స్, ?1,126.23 కోట్ల విలువైన రెండో ప్యాకేజీ పనులను మేఘా కంపెనీ దక్కించుకున్నాయి.

పార్టీలకు ఇచ్చిన ఎన్నికల బాండ్ల వివరాలు

బీజేపీ : రూ.584 కోట్లు

బీఆర్ఎస్ : రూ. 195

డీఎంకే : రూ. 85 కోట్లు

వైఎస్సార్సీపీ : రూ.37 కోట్లు

టీడీపీ : రూ. 28 కోట్లు

కాంగ్రెస్ : రూ.18కోట్లు

జేడీయూ : రూ.10 కోట్లు

జేడీఎస్ : రూ. 5 కోట్లు

జనసేన : రూ. 4 కోట్లు

# మోడీ పదేళ్ల పాలనలో ఆర్థికాభివృద్ధి డొల్ల



న్యూఢిల్లీ,ఆర్థికాభివృద్ధిలో భారతదేశం ఏడు శాతం వృద్ధితో ప్రపంచంలోనే అగ్రగామి గా ఉందని మోడీ ప్రభుత్వం గొప్పలు చెప్పుకొంటున్నా ..90 శాతం మంది ప్రజలకు దీని ప్రయోజనాలు అందడం లేదన్నది కఠోర వాస్తవం. ప్రజలు ఎదుర్కొంటున్న అసలైన ధరల పెరుగుదల ప్రభుత్వ గణాంకాలకు అందనంతగా ఉందన్నది మరో వాస్తవం. భారత ఆర్థిక వ్యవస్థ తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొం టోందని వివిధ ప్రభుత్వ శాఖలు ఇటీవల విడుదల చేసిన వివిధ గణాంకాలు విదితం జేస్తున్నాయి. రూపాయి విలువ క్షీణించడం, పెరుగుతున్న ద్రవ్యోల్బణం, స్టాక్ మార్కెట్ నుండి విదేశీ పెట్టుబడుల ఉపసంహరణ, విపరీతమైన విదేశీ రుణాలు, విదేశీ వాణిజ్యలోటు వంటివి మన ఆర్థిక వ్యవస్థ దుస్థితిని వెల్లడించడమే కాదు.. క్షీణతను సూచిస్తున్నాయి. అమెరికా డాలర్‌తో పోలిస్తే రూపాయి అత్యధికంగా నష్టపోయింది. డాలర్ విలువ రూ.84.07 పైసలు. ఆ మారకపు విలువను కొనసాగించేందుకు రిజర్వ్ బ్యాంక్ తన నిల్వల నుంచి పెద్ద మొత్తంలో డాలర్లను విడుదల చేస్తోంది. ఇది విదేశీ మారక నిల్వలను కూడా తగ్గిస్తుంది. మోడీ ప్రభుత్వం 2014 మేలో అధికారంలోకి వచ్చినప్పుడు డాలర్ మారకం విలువ రూ.59.44 పైసలు కాగా పదేళ్లలో దాదాపు రూ.25 పడిపోయి రూ.84కి దిగజారింది. విదేశీ వాణిజ్య లోటు కూడా పెరుగుతోంది. ఆగస్టులో వాణిజ్య లోటు 2,970 డాలర్లకు పెరిగింది. గతేడాది ఆగస్టులో ఇది 2,421 కోట్లు. భారతదేశ ఎగుమతులు చాలా బలహీన స్థితిలో ఉన్నాయి. పెరుగుతున్న ద్రవ్యోల్బణం ప్రజల కొనుగోలు శక్తిని కూడా తగ్గిస్తుంది. భారత ఆర్థిక వ్యవస్థ స్థిరత్వంపై విదేశీ పెట్టుబడిదారులు విశ్వాసం కోల్పోయారు. విదేశీ మదుపరులు తమ పెట్టుబడులను భారతీయ స్టాక్ మార్కెట్ నుంచి ఉపసంహరించు కుంటున్నారు. విదేశీ మదుపరులు ఈ నెలలో ఇప్పటివరకు రూ.85,000 కోట్ల విలువైన షేర్లను విక్రయించారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం రెండవ త్రైమాసికంలో, భారతీయ కంపెనీల ఆర్థిక పరిస్థితి బలహీనంగా ఉండడంతో విదేశీ పెట్టుబడిదారులు దూరమవుతున్నారు. ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసేందుకు చైనా ఉద్దీపన ప్యాకేజీని ప్రకటించడం భారత మార్కెట ్ను కూడా తాకింది. ప్రపంచ ఆర్థిక మాంద్యం కారణంగా 2008లో భారతీయ స్టాక్ మార్కెట్ నుండి విదేశీ పెట్టుబడులు ఉపసంహరించబడ్డాయి. అప్పట్లో అది పెద్ద ప్రభావం చూపింది. రూపాయి విలువ క్షీణతకు అది కూడా కారణమైంది. సెప్టెంబర్‌లో వస్తు, సేవల పన్ను వసూళ్లే ఇందుకు నిదర్శనం. 40 నెలల్లో అత్యల్ప వృద్ధి రేటు (-) 6.5 శాతం నమోదైంది. ప్రస్తుత ద్రవ్యోల్బణం రేటుతో పోలిస్తే సెప్టెంబర్‌లో జిఎస్‌టి ఆదాయం పెద్దగా పెరగలేదు. బొగ్గు, విద్యుత్, ముడి చమురు ప్రాసెసింగ్, మైనింగ్ వంటి ఎనిమిది కీలక రంగాల్లో ఉత్పత్తిపై ఆధారపడిన పారిశ్రామికోత్పత్తి సూచీ ఆగస్టులో ప్రతికూల వృద్ధిని నమోదు చేసింది. గత ఏడాదితో పోలిస్తే సెప్టెంబర్‌లో కార్ల విక్రయాలు 19 శాతం తగ్గాయి. సేవల రంగ సూచీ కూడా 10 నెలల కనిష్టానికి చేరింది. ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో గృహ రుణాల పంపిణీ తొమ్మిది శాతం పడిపోయింది. బలమైన మరియు చలనశీలమైన ఆర్థిక వ్యవస్థకు అవసరమైన ఇటువంటి అంశాలు క్షీణిస్తున్నాయి. పేలవమైన ఆర్థిక విధానాల ఫలితంగా మధ్యతరగతి, దిగువ తరగతులవారి ఆదాయం తగ్గింది. దేశం ఎదుర్కొంటున్న ప్రధాన సమస్య కొనుగోలు శక్తి లేకపోవడం. కొనుగోలు శక్తి కోవిడ్ పూర్వ స్థాయికి చేరుకోలేదని చాలా సూచికలు చూపిస్తున్నాయి. కొనుగోలు శక్తిని పెంచుకోవాలంటే దిగువన ఉన్న 50 శాతం మంది చేతిలో ఎక్కువ డబ్బు రావాలి. కానీ కేంద్ర ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం, ఇతర సంక్షేమ పథకాల కేటాయింపులు పెంచడం లేదు. దానికి బదులుగా, కార్పొరేట్ లకు పన్ను మినహాయింపులతో సహా భారీ సబ్సిడీలు ఇస్తోంది. మాంద్యం నుంచి ఆర్థిక వ్యవస్థను కాపాడేందుకు ప్రత్యేక ప్యాకేజీలను అమలు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధం కావాలి. పెరుగుతున్న నిరుద్యోగం, వేతన పెరుగుదల లేకపోవడం ప్రజల కొనుగోలు శక్తిని క్షీణింపజేసింది. ఏడు శాతం వృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థ స్తబ్దుగా ఉందనడానికి ఇంతకన్నానిదర్శనం అక్కర్లేదు.

### కార్తీక బ్రహ్మోత్సవాల బుక్‌లెట్‌ను ఆవిష్కరించిన టీటీడీ ఈవో

తిరుపతి,తిరుచానూరులోని పద్మావతి అమ్మవారి ఆలయంలో నవంబరు 28 నుంచి డిసెంబరు 6వ తేదీ జరగనున్న కార్తీక బ్రహ్మోత్సవాల బుక్‌లెట్‌ను టీటీడీ ఈవో జె.శ్యామలరావు ఆవిష్కరించారు. ఈవో మాట్లాడుతూ పద్మావతి అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాలు నవంబరు 28వ తేదీ ధ్వజారోహణంతో ప్రారంభమవుతాయన్నారు. డిసెంబరు 2వ తేదీ గజవాహనం, 3న బంగారు రథం, 5న రథోత్సవం, 6వ పంచమితీర్థాన్ని ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు వివరించారు.

Printed, Published and Owned by UPPUGALLA SANTHOSH KUMAR H.NO. 10-19/286/1, RAVINDRA NAGAR COLONY, NAGARAM VILLAGE, KEESERA MANDAL, DIST.RANGA REDDY, PIN -500083, TELANGANA, Printed at SRI SAI GRAPHICS 9-52/3, ROAD NO.8, S.V.NAGAR, NAGARAM KEESARA, DIST. RANGA REDDY, PIN -500083, TELANGANA . RNI No : TELTEL/2015/66279 Editor : UPPUGALLA SANTHOSH KUMAR Cell : +918247019090. Email : agranetha@gmail.com